మీరు,
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
స్వర్ణోత్సవ సంచిక
రిజర్వు చేసుకొన్నారా ?

ఆంధ్రపత్రిక

అమృతాంజనివారి
త్రామరమంధు
Amrutanjan
అన్ని చర్మ వ్యాధులకు

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 277 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO శుక్రవారం 9-1-1959 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

నవసమాజనిర్మాణానికి కొన్ని పరిశ్రమలపై ప్రభుత్వాధ్యక్షుల్యం తప్పదు

సూరుగ సిచుట్టూ సోవియట్ మహర్వేధి ప్రదక్షిణలు ప్రారంభం

భూమికి 620 వేల మైళ్లు ఎత్తున సౌరమండలంలో దశమ గ్రహం

మాస్కో జనవరి 7: సోవియట్ మహర్వేధి సూర్యుని చుట్టూ ప్రదక్షిణించడం మొదలుపెట్టింది. నేడు ఈ మహర్వేధి తన రాశి చక్రంలో పడింది.

గత శుక్రవారంనాడు పదిలిన అనంతరం, ఈ మహర్వేధి ద్వారా భేరంలో 14500000 కిలో మీటర్లు (9000000 మైళ్ళు) ప్రయాణం చేసింది. ఇప్పుడు భూమికి 1000000 కిలో మీటర్లు (620000 మైళ్ళు) దూరంలోవుంది.

భూమినుంచి ఈ మహర్వేధి మహర్వేధినుంచి భూమి, పరస్పరం దూరం దూరంగా ప్రయాణం చేస్తున్నాయనుక, ఈ రెంటిమధ్య దూరమున్నూ, క్రమంగా అధికమవుతుంది. క్రమంగా ఈ మహర్వేధి భూమికంటే, సూర్యుడికి దగ్గరగా అవుతుంది. మహర్వేధిని పదిలిన వస్తువు, దానికి వచ్చిన వేగమే అందుకు కారణం.

జనవరి 14 నాటికి మహర్వేధి సూర్య పథమున వేళాన్ని (పెరిహీలియన్) చేరుకుంటుంది. అప్పుడు ఇది సూర్యుడికి 146400000 కిలో మీటర్లు (90710000 మైళ్లు) దూరంలో వుంటుంది. అక్కడ సెకండు 83 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం సాగిస్తుంది. (83 కిలో మీటరు 19 88 మైళ్ళు).

అక్కడినుంచి సూర్య దూరదేశానికి (ఎఫెలియన్) ప్రయాణం చేస్తున్నప్పుడు దీనికి వేగం సెకండుకు 27 50 కిలోమీటర్లు (17 మైళ్ళు) అవుతుంది.

అమెరికా ఆలోచన

అమెరికా వారు తిరిగి కొన్ని కృత్రిమ గ్రహాలను, భూమి చుట్టూ తిరిగే వాటిని పదలాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. కొద్ది కాలంలో 1800 పౌనుల బరువు గల కృత్రిమ గ్రహాన్ని పదులుతారు. ఇదికాక మరి కొన్ని అల్ప గ్రహాలను ఎలుక అనుపెట్టి, కోతులను పెట్టి సూదా పదలాలని అమెరికావారు అనుకుంటున్నారు.

మికొయాన్‌పై అమెరికాలో వ్యతిరేక ప్రదర్శనలు

'హంతకుడు,' 'ఇంటికిపో' అని నినాదాలు

క్లీవ్‌లాండ్ (ఒహియో) జనవరి 7: సోవియట్ ఉప ప్రధాని మికొయాన్ నేడు ఇక్కడికి రాగానే, మికొయాన్ క్రియలో వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. ఈ ప్రదర్శనలలో చాలా మంది యూరప్ దేశాలనుండి వచ్చిన కొంది శిక్షణం న్నారు.

ప్రముఖ పారిశ్రామికుడు, కోటీశ్వరుడు అయిన సైరస్ ఈటన్‌కు అతిథిగా మికొయాన్ వచ్చారు.

మికొయాన్ క్రియలో పందలాది మంది ప్రదర్శనలో పాల్గొన్నారు.

"దుష్ప్రచారకుడు" అనీ "మికొయాన్ నీ చేతులు రష్యా పౌరుల రక్తంతో ఎర్రబారాయి" అనీ నినాదాలు వ్రాసిన అట్టలను పిడు ప్రదర్శించారు. ఈటన్ దంపతులు రష్యా ప్రతినిధుల కందరికీ పుష్పాలిచ్చి పత్కరించారు.

అమెరికా రష్యాలు పశ్చిమతో వ్యవహారించిన గలవనే ఆశిస్తున్నానని మికొయాన్. చెప్పారు తమ ప్రధాన విభిన్నాభి ప్రాయాలున్నా, శాంతి స్నేహాలతో మెలగాలని ఒకభాంతో ఉండకపోవడం వల్ల సఖ్యంగా ఉండవచ్చునని అన్నారు.

అనంతరం 52 అంతస్తులు గల హోటల్‌కు మికొయాన్ వెళ్లారు. దీనిలో 31 వ అంతస్తులో ఈయన ఉన్నారు.

స్వాంక్ యూనియన్ కర్మలో నిరసనకు పదుతూండగా, హోటల్ వద్ద రెండు వేలమందివరకూ ప్రదర్శనలు జరిపారు. "మికొయాన్ ఇంటికిపో", "హంతకుడా, ఇంటికిపో" అని పిలుపు నినాదాలు చేశారు. పోలీసులు ప్రదర్శకులను అడ్డగించారు.

కర్మ పద్ధతి మరికొంతమంది మళ్ళీ ప్రదర్శనలు చేశారు.

ఈటన్ దంపతులు ఇచ్చిన విందులో మాటలాడుతూ, రష్యా, అమెరికాల మధ్య వాణిజ్యం పెంచుకోవడానికి గల అవకాశాలను మికొయాన్ వివరించారు.

వర్తకులకు ఎంతో కృషిచేయడానికి అవకాశం ఉందని నెహ్రూ స్పష్టీకరణ

ప్రభుత్వకృషిని ఎదుర్కొననివ్వం అని విమర్శకులకు హెచ్చరిక

అభయంకర్‌నగర్, జనవరి 8: "దేశాభివృద్ధికి వర్తకులు చేయగలపని ఎంతో ఉంది. వారు తమ వర్తకాన్ని పెంచుకొనడానికి ఎంతో అవకాశం ఉంది. ప్రభుత్వ అధ్వర్యాన సాగే వాణిజ్య పరిశ్రమలమూలంగా తమ కేదో బెడద కలుగుతున్నదనుకొనడం సరికాదు; వారు ప్రభుత్వకృషిని ఎదుర్కొనడానికి వీలులేదు. ఈ రెండు రంగాలనూ గురించి నిరసించుతూ కయ్యాలకు కాలుదువ్వే మనస్తత్వం హేయమయినది" అని శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ అఖిలభారత కాంగ్రెసు సమావేశంలో ప్రణాళికలపైన మాట్లాడుతూ అన్నారు.

సమాజాన్ని ఒక పద్ధతిలో ఒక లక్ష్యాన్ని ఆశించి నిర్మించాలనే సంకల్పంతో, ప్రభుత్వ యాజమాన్యంక్రింద కొన్ని వాణిజ్య పరిశ్రమలను నిర్వహించడం జరుగుతున్నదని, ప్రభుత్వకృషి బాగా పెరిగి ప్రాముఖ్యం వహించవలసిఉన్నదనీ, కీలకకృషి కావలసి ఉన్నదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ ఇలా ప్రసంగించారు: ప్రభుత్వకృషిని కొందరు విమర్శిస్తున్నారు కాబట్టి, నేను వర్తకులను గురించి ఇట్లా అనవలసి వస్తున్నది. ప్రభుత్వరంగమూ, వర్తకులరంగమూ, రెండూ అవసరమే అని ఇదివరకే చెప్పాను. వర్తకులకు విమర్శించే హక్కు కూడా ఉండవలసినదే. కానీ కొరగాని విమర్శలు ఎందుకో వాటివలన ప్రయోజనమేమిటో విమర్శకులకు ప్రయోజనం ఉండాలి. విరసవలమూలాన ఒరిగే దేమో ఒకరకమయిన పరిస్థితి నిర్మించడానికి ప్రభుత్వం వాణిజ్య పారిశ్రామికరంగాలలో కృషిచేయడం ముఖ్యమని మనతం."

"కొందరు కొందరు వ్యాపారస్తులు ప్రణాళిక పేరిట అతివేగంతో అభివృద్ధి సాధించాలని ప్రయత్నిస్తున్నామనీ, అని పారజాచుకొనడం అవసరమనీ అంటున్నారు. అది పరిస్థితులను బాగా అర్థంచేసుకున్నవారు అవవలసిన మాట కాదు. ప్రపంచ పరిస్థితులు మారిపోతున్నాయనీ, జనాభా పెరిగిపోతున్నదనీ ఈ వ్యాపారస్తులు గమనించడం లేదు. ఇవి అనడానికి అవకాశమే దీనికి పరిస్థితులు మనించుకు వస్తున్నాయి. ఎక్కువ పండించాలి. వస్తూత్పత్తి పెంచాలి."

2 వ పేజీ చూడుడు)

పాక్ గవర్నర్లపైనిషా

కరాచీ, జనవరి 7: రాష్ట్రగవర్నర్లు, సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు, ఆడిటర్ అండ్ కంట్రోలర్ జనరల్, అటార్నీ జనరల్, అడ్వకేట్ జనరల్‌ల ప్రవర్తనను పరిశీలించేందుకు సంఘాన్ని నియమిస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు ఆర్డినెన్సు జారీచేశాడు. ఈ ఉత్తర్వు సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు మాత్రం వర్తించదు.

ఈ సంఘానికి సివిల్ కోర్టు అధికారాలుంటాయి. ఎలాంటి సమాచారాన్నయినా తెలియచేయమని వీరు కోరవచ్చు. అవసరమైతే గృహాలను శోధించవచ్చు. ఈ సంఘం విచారణ జరిపే ఉద్యోగి న్యాయవాదుల సలహా పాందే వీలులేదు.

క్వినాయ్ దీవులపై మళ్లీ చైనా కాల్పులు

తైపే, జనవరి 7: క్వినాయ్ దీవులపై చైనా సైనికులు నేడు 80 వేల గుండు వేళ్ళారని కోమింగ్‌టాంగ్ ప్రభుత్వం ప్రకటించింది.

గత కొద్ది వారంరోజుల నుండి చైనా కమ్యూనిస్టులు కోమింటాంగ్ సైనికులు విపరీతంగా కాల్పులు జరిపారనీ, అందువల్ల దీనిపై కక్షతీర్చుకుంటామనీ సోమవారంనాడు చైనా ప్రకటించింది.

సిద్ధేశ్వరానికి బదులు ఇంకోచోట కృష్ణకు ఆనకట్ట

విద్యుచ్ఛక్తి నీరు సరఫరాచేసేందుకు 30 కోట్ల పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8. విద్యుచ్ఛక్తి ఉత్పత్తికీ, నీటివనరు కలిగించడానికీ వనికివచ్చే విధంగా కృష్ణానదికి మరొక ఆనకట్ట కట్టేందుకు సముచితమైన స్థలాన్ని పరిశీలించేందుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, కేంద్ర జలవిద్యున్మండలి సభ్యుడు డాక్టర్ కె ఎల్. రావు శ్రీశైలం వెళ్ళనున్నారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తే ఈ పథకంలో ప్రధానమైనట్టిది. దీనికి పాతికమన్నుల కోట్లు ఖర్చు కాగలదని అందజా చేశారు. రోజులకి లోపాటు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికాగలదు. సిద్ధేశ్వరం ఆనకట్టల ప్రయోజనంపొందే ప్రాంతాలకు ఈ పథకంద్వారా నీటివసతు ఏర్పడుతుంది.

ప్రథమదశలో నెల్లూరుజిల్లా లోని కొన్ని ప్రాంతాలకు మాత్రం నీటివసతు కలుగుతుంది.

ఇంకా నీరు లభ్యమయితే ద్వితీయ దశలో దానిని పుష్కరానికు సరఫరా చేసే పంగతిని ఆలోచిస్తారు.

క్యూబా కొత్త ప్రభుత్వం: అమెరికా గుర్తింపు

వాషింగ్టన్, జన 7 క్యూబా కొత్త రాజకీయ ప్రభుత్వంగా ప్రస్తుతమున్నవాళ్ల ఉత్తరవియా ప్రభుత్వాన్ని గుర్తించినట్లు అమెరికా ప్రకటించింది.

నాగార్జున సాగర నిర్వహణ

ప్రభుత్వ ఆలోచన

హైదరాబాద్, జనవరి 8: నాగార్జునసాగర్ నిర్మాణంలో అవసరపడ్డ కార్యం జరగకుండా చేయటానికి కొనసాగుతున్న ప్రస్తుతపు నాగార్జునసాగర్ నిర్మాణ మండలిని పునర్ వ్యవస్థీకరించి తద్వారా భారత ప్రభుత్వాన్ని కోరటానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిసింది.

ఈమండలి రాష్ట్రప్రభుత్వ కార్యదర్శులు చేయటట్లు చేయుటకు నిర్మాణ పర్యవేక్షణాధికారిని రాష్ట్రప్రభుత్వ పబ్లిక్ వర్క్సుశాఖ అదనపు కార్యదర్శి అని వ్యవహరించాలనీ ప్రభుత్వం కోరదలచినట్లు తెలిసింది. ఇప్పుడు వున్న నిర్వాటులో కాలవల, ఆనకట్ట ప్రధాన ఇంజనీర్ల అధికారాలలో కొన్ని తగ్గాలనుకుంటే కనిపిస్తున్నాయి. అధ్యాయిక మండలి మంజూరు చేసిన పథకాలను మళ్ళీ ఆర్థికశాఖ మంజూరుకు పంపవలసి వుంటోంది. ఈ లోటుపాట్లు తొలగి పని త్వరగా జరగేటట్లు చేయటానికి, పని ఎట్లా జరుగుతున్నదీ రాష్ట్రప్రభుత్వం ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ వుండటానికి ఈ మార్పులు అవసరమని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది.

మూడవ ప్రణాళిక అమలు

విదేశాల ఆర్థికసహాయం అధికంగా అవసరం

రిజర్వుబాంకు గవర్నరు హెచ్. వి. ఆర్. అయ్యంగార్ వివరణ

బొంబాయి, జనవరి 7: ప్రధానమైన ఆర్థికావసరాలు, రాజకీయలక్ష్యాలు నెరవేరాలంటే మూడవ పంచవర్ష ప్రణాళికను పెద్ద ఎత్తున రూపొందించక తప్పదని భారత రిజర్వుబాంకు గవర్నరు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ ఈవేళ చెప్పారు.

బహిరంగసభలో మాటాడుతూ శ్రీ అయ్యంగార్ ఇలా వివరించారు: "మూడవ పంచవర్ష ప్రణాళిక గురించి చర్చించేటప్పుడు కేవలం తత్సంబంధమైన ఆర్థిక విషయాలు మాత్రమే ప్రస్తావిస్తాను. ఇప్పటికన్న కొంచెం వేగంగా అయినా ఆర్థికాభివృద్ధి సాధించడానికి మూడవ ప్రణాళిక స్వరూపం విస్తృతంగా ఉండడం అవసరం. దాని అమలుకు చాలా అధికంగా ఖర్చు పెట్టడమూ అవసరమే అంతటి ద్రవ్యాన్ని దేశంలో సమకూర్చుకొనడం మనకు సాధ్యంకాదు.

"విదేశాల ఆర్థిక సహాయం ఎంతమట్టుకు అవసరం అయ్యేది ప్రణాళిక స్వరూపంపై ఆధారపడి ఉంటుంది. ఏమైనా మనం వ్యావసాయిక పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను రూపొందించడానికి కృషి చేస్తున్నాము. అలాంటి ఆర్థిక వ్యవస్థనే రూపొందించవలసిన అగత్యంకూడా ఉన్నది. దేశంలోని మనకు అవసరమైన యంత్రాలను నిర్మించడానికి, రసాయనిక ద్రవ్యాలను తయారు చేయడానికి అధిక మైన ప్రాధాన్యం ఇస్తున్నాము. కనుక మరికొంత సంవత్సరాల పర్యంతం అయినా అధికంగా ఆర్థిక సహాయం అవసరం అవుతుంది.

"దేశంలో సాధ్యమైనంతి అధికంగా ద్రవ్యం సేకరించడానికి మనం ఇక ముందుకూడా కృషి చేయగలము ఈ సందర్భంలో ఉత్పన్నమయ్యే క్లిష్టమైన ఆర్థిక సమస్యలు పరిష్కరించడంపైనే మనం దేశంలో ద్రవ్యం ఎంతమట్టకు ఏ విధంగా సేకరించ గలిగేది ఆధారపడి ఉంటుంది.

"రెండవ పంచవర్ష ప్రణాళిక దానివి రకంగా ఏమయినా లోపాలు ఉన్న పరపడ్డప్పటికీ మన కీర్తి మించినది. కాని దేశం అవసరాలదృష్ట్యా మాత్రం చిన్నదే నని అందరూ అంగీకరించారు.

విదేశీ ద్రవ్యం కొరత

"విదేశీ ద్రవ్యం కొరత మూలంగా గడ్డు పరిస్థితి ఏర్పడినది. ప్రపంచబాంకు కొన్ని మిత్రదేశాలు సహాయంచేయడానికి అంగీకరించడం మూలంగా మన సమస్య కాస్త కిలోకంగా పరిష్కారమైనది

"అయితే విదేశీ ద్రవ్యం పరిస్థితి ఇంకా సమస్యగానే వున్నది. దీనిని పరిష్కరించే నిమిత్తం మనం ఆర్జించే విదేశీ ద్రవ్యాన్ని సక్రమంగా వినియోగించడంలోను, పొదుపు చేయడంలోను విశేషమైన శ్రద్ధ జాగరూకత ప్రదర్శించవలసి వచ్చినది.

"రెండవ ప్రణాళిక అమలుకు సంబంధించినంతమటుకు విదేశీద్రవ్యం పరిస్థితి చక్కబడినట్లు పరిగణించవచ్చు

పారిశ్రామికాభివృద్ధి

"పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమంలో వ్యక్తి స్వామికరంగం సంబంధించినంతమటుకు ఆరంభంలో నిరాయించిన మేరకు పెట్టుబడి పెట్టడం పూర్తిఅయినది. కనుక ఆరంభంలోని వారు కొంతకాలం వేచి ఉండడం అవసరం. బటలు. సిమెంటు మున్నగు పరకులు విక్రయించడంలో ఆయా పరిశ్రమలు చిక్కులు ఎదుర్కొంటూ ఉండడం మూలంగా కూడా వారు కొంతకాలం వేచిఉండడం అవసరం

ఈ పరిస్థితి దృష్ట్యా వచ్చే రెండు సంవత్సరాలలో ప్రభుత్వ స్వామికరంగంలో పెట్టుబడి అత్యధికంగా ఉన్నట్లు గోచరించగలదు. కాని ప్రణాళిక కాలం ముగిసేసరికి ఈ రెండు రంగాలకు పొందిక కుదురుతుంది.

పరిమిత కమతాల్లో ఎంతైనా రైతు సంపాదించుకోవచ్చు

ఆదాయంపై అదుపు లేదని కాంగ్రెస్‌సంఘంలో నెహ్రూవాదం

పట్టణ ఆదాయాలకు పరిమితులు ఆచరణ దుస్సాధ్యమని స్పష్టీకరణ

అభయంకర్‌నగర్, జనవరి 7: రైతు ఆదాయాన్ని, పెట్టుబడిదారీ ఆదాయాన్ని ఒకే స్థాయిలోపెట్టి పరిశీలన చెయ్యడం ఆచరణ దృష్ట్యా సబబు కాదని, పూరికే ఎవరి ఇష్టంకోసం వారు అట్లా వాటిని చూస్తే చూడవచ్చుగానీ పనిలోకి దిగేప్పటికి, అట్లా చెయ్యడం మంచిదికాదని, ఆచరణ దుస్సాధ్యం అని తేలుతుందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు అఖిలభారత కాంగ్రెస్ సంఘం అనధికార సమావేశంలో మాట్లాడుతూ అన్నట్లు తెలుస్తోంది.

రైతు ఆదాయాన్ని, పెట్టుబడిదారీ ఆదాయాన్ని సమస్థితిలోకి తీసుకు రావడం కాంగ్రెస్ లక్ష్యమే అయినా, ఈ రెండు సమలను ఏకబిగిన చెయ్యాలనుకోవడం తగదని గూడా అయన పకడం చేసినట్లు తెలుస్తోంది.

ఈ విషయాన్ని గూర్చి మాట్లాడుతూ శ్రీ నెహ్రూ ఇట్లా అన్నట్లు తెలుస్తోంది: పల్లె ఆదాయాలకు పట్టణపు ఆదాయాలకు పరిమితులు నిర్ణయించాలడం కాగా నే వుంటుంది. కాని రెండు ఒక తెగకు సంబంధించిన విషయాలు కావు ఒకదానికి ఇంకోదానికి సంబంధం లేదు. ఇప్పుడు భూముల విషయంలో చేస్తున్న పనులు పుణ్యాయంటే, అని రైతు యొక్క ఆదాయాన్ని నియమించడం కోసం చెయ్యడం లేదు. కమతాలకు పరిమితులు నిర్ణయించడం కోసం జరుగుతున్నాయి. రైతు ఎంత సంపాయించుకోవచ్చు. దానికి ఎవరి అభ్యంతరమూ లేదు

పట్టణ ఆదాయాల సంగతి వేరు

"మరి పట్టణపు ఆదాయాలు, అంటే పెట్టుబడిదారీ ఆదాయాలు, సంగతి వేరు. వీటినిగూర్చి వేరుగా ఆలోచించాలి కమతాలకు పరిమితులు నిర్ణయించడం విషయానికి, దీనికి ఏమీసంబంధంలేదు.

"దేశంలో అందరికీ రేపటినుంచి సమానమైన రాబడులుపుంజేట్లు చెయ్యాలడం పోకడిజంకాదు. అవని మీరు చేసామంటే, భారతదేశాన్ని తంపేస్తామన్నారన్నమాట. అందులో రాబ

(2-వ పేజీ చూడండి)

డా॥ పి. రామచంద్రారెడ్డి తిరిగి అరెస్టు

జామీనుకోసం దరఖాస్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నెల్లూరు, జనవరి 8: ఇటీవల జైలులనుంచి పరారీ అయిన డాక్టర్ పి. రామచంద్రారెడ్డి, ఈవేళ పోలీసులు తిరిగి అరెస్టుచేసి, ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ రామమూర్తి ఎదుట హాజరుపరిచారు. జామీనుపై విడుదల చేయమని కోరుతూ డాక్టర్ రామచంద్రారెడ్డి దరఖాస్తు పెట్టుకొన్నారు.

డాక్టర్ రామచంద్రారెడ్డి జైలులనుంచి పరారీ అయిన సందర్భంలో ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, ముగ్గురు పోలీస్ కానిస్టేబుల్స్‌ను 'పస్పెండ్' చేసిన సంగతి పాఠకులకు విదితమే.

పస్పెండ్ అయిన పోలీసు ఉద్యోగులు డాక్టర్ రామచంద్రారెడ్డి నెల్లూరులో స్వగృహంలో ఉండగా ఆయనను కలుసుకొని తమ దురవస్థ తెలియపరచగా ఆయనంతట ఆయన పోలీసు అధికారులకు లొంగిపోయినట్లు తెలుస్తున్నది.



గంటల పంచాంగం

విలంబనామసం॥ మార్గశిరము॥ అమావాస్య
1959 సం॥ జనవరి 9 శుక్రవారం
శు॥ అమావాస్య 11-4 పూ॥ 14-4
వర్జ్యం 21-44 ల 28-16 వ.
పుష్య మాసము
శు॥ ప్రథమ జనవరి 10 శనివారం
శ॥ ప్రథమ 9-38 ఉ॥ 18-7
వర్జ్యం 17-8 ల 18-37 వ.

ఆంధ్రపత్రిక

ఒడలేయని యొపరించిక
పడవల యప్రయత్నము తన మనంబున కగు దా
కొనుటకు నని సేయకునికి
పరాయణము పరమదర పతముల శెల్లన్
(మహాభారతము)

విలంబనామసం॥ మార్గశిర శు॥ అమావాస్య
శుక్రవారం

రష్యా ఉపప్రధాని అమెరికా పర్యటన

సోవియట్ రష్యా ప్రథమ ఉప ప్రధానమంత్రి అనస్తాస్ మికొయన్ అమెరికా పర్యటన ఒక దశాబ్దంగా సాగుచున్న ప్రచ్ఛన్న యుద్ధానికి కారణమైన కొన్ని సమస్యల పరిష్కారానికి తోడ్పడవచ్చునన్నే భావం అమెరికా రాజకీయవర్గాల్లో కలగడం శుభసూచకము. శ్రీ మికొయన్ పర్యటన అమెరికా-రష్యా ప్రభుత్వాల మధ్య ప్రబలిన పరస్పర అవిశ్వాసాన్ని తొలగించడానికి కూడా కొంత వరకు తోడ్పడవచ్చును. సోవియట్ రష్యా ఉప ప్రధాన మంత్రిని అమెరికా ప్రభుత్వము ఆహ్వానించలేదు. అయినప్పటికిన్నీ వారితో అన్నివిషయాలను చర్చించడానికి అమెరికా అధికారులు సుముఖంగా వున్నారు. శ్రీ మికొయన్ అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ డల్లెస్‌తో సంప్రతింపులు జరిపారు. పర్యటనను పూర్తిచేసుకుని స్వదేశానికి తిరిగి వెళ్లేలోపున వారు అమెరికా అధ్యక్షుణ్ణికూడా కలుసుకొనవచ్చును.

అమెరికా ప్రజలకు సోవియట్ రష్యా ఆశయాలను, అభిమతాలను తెలియజెప్పడమే శ్రీ మికొయన్ పర్యటన ప్రధాన లక్ష్యమై యుండవచ్చును. రష్యా ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అవసరమగు ఆర్థిక సహాయం అమెరికాలో ఎంతవరకు లభించగలదో విచారించడం కూడా సోవియట్ ఉప ప్రధానమంత్రి పర్యటన ఉద్దేశాలలో ఒకటి అయినట్లు కన్పిస్తుంది. శ్రీ మికొయన్ అమెరికా రాజకీయవేత్తలతోనే గాక, పారిశ్రామికులతోను, వ్యాపారస్థులతోను సంప్రతింపులు సాగిస్తున్నారు. బెర్లిన్ విషయమై శ్రీ కృష్చేవ్ లోగడ చేసిన ప్రతిపాదనలపై అమెరికాలో ఏర్పడిన సందేహాలను తొలగించడానికి శ్రీ మికొయన్ ప్రయత్నం చేస్తున్నారు. శ్రీ కృష్చేవ్ ప్రతిపాదనలు, తిరుగులేనివి కావని, పశ్చిమ రాజ్యాలకు సోవియట్ ప్రధాన మంత్రి వ్రాసిన లేఖలు "శ్రీముఖం" కాదని సోవియట్ ఉప ప్రధానమంత్రి స్పష్టంచేశారు. శ్రీ మికొయన్ ప్రసంగాలు కొంతవరకు "రాజీ" ధోరణిలో వున్నవని అంగీకరింపతలసి వున్నది.

అమెరికా, రష్యా ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడాలని, ఒకరిని గురించి ఒకరికి ఇష్టం లేదు అనుమానం తొలగాలని శ్రీ మికొయన్ సూచించారు. అగ్ర రాజ్యాధి నాయకుల సమావేశం జరగడం మంచిదని, అయితే అట్టి సమావేశం ముందుగా తయారైనటువంటి చర్చనీయాంశాల జాబితాను చర్చించడానికి జరుగరాదని అన్నారు. చర్చనీయాంశాల జాబితాను తయారు చేయడంలోనే కాలం వృథా అయిపోతున్నదని, అందువల్ల అగ్రనాయకుల సమావేశం ఇష్టాగోష్ఠిగా జరగాలని అన్నారు. వాషింగ్టన్‌లో సోవియట్ రష్యా ప్రథమ ఉప ప్రధానమంత్రి సాగించిన సంప్రతింపుల ఫలితంగా అగ్రరాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశం జరగడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడినవని అమెరికా రాజకీయవర్గాలు భావిస్తున్నట్లు కన్పిస్తున్నది. "కమ్యూనిజం"లో రాజకీయ, ఆర్థిక పరిస్థితులు ఎలావున్నా, శాస్త్రవిజ్ఞాన రంగంలో మాత్రం అభివృద్ధికి విశేషావకాశాలున్నవని స్పష్టమైనది. శాస్త్ర పరిశోధనలలో పశ్చిమ రాజ్యాలు రష్యాకు ఎంతో వెనుకబడివున్నవి. పశ్చిమరాజ్యాలు కూడా ఈ విజయాలను పాఠింపకలిగినా, ఫలితము చివరికి ఒక్కటే. శ్రీ మికొయన్ పర్యటన ఫలితముగా కొన్ని ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డానికి అవకాశం వున్నది. ఈ అవకాశాన్ని పశ్చిమ రాజ్యాలు కూడ వినియోగించుకోవాలి.

సౌది అరేబియా, బ్రిటన్‌మధ్య పేచీ

పరిష్కారానికి హామర్‌షెల్డ్ కృషి

న్యూఢిల్లీ, జనవరి 7. సౌదీఅరేబియా బ్రిటన్‌ల మధ్యగల బరూమీ వివాదం సమితిలో పరిశీలనకు వచ్చినప్పుడు, సమంజసమైన పరిష్కారానికి కృషి చేసానని సౌదీ అరేబియా రాజకీయ సమితి కార్యదర్శి హామర్‌షెల్డ్ హామీ ఇచ్చారని ఇక్కడి సౌది అరేబియా రాయబార కార్యాలయం ప్రకటించింది. ఈవారం ప్రారంభంలో హామర్‌షెల్డ్ పాకిస్థాన్ రాజును కలిసికొన్నారు.

సౌదీఅరేబియా ప్రాంతమైన బరూమీ ప్రాంతంపై బ్రిటన్ దురాక్రమణకు దిగనంతవరకూ, ఉభయదేశాల సంబంధాలు బాగానే ఉన్నాయనీ, ఈ సమస్య శాంతియుత పరిష్కారానికి సమితికి నివేదించిన అనంతరం తీసికొనవలసిన చర్యలను పరిశీలిస్తామనీ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఫ్రాన్సుతో సౌదీ అరేబియా సంబంధం అల్జీరియా సమస్య పరిష్కారంపై ఆధారపడి ఉంటుందన్నారు.

బెర్లిన్‌పై రష్యా సూచన

తూర్పుజర్మనీ హర్షం

బెర్లిన్, జనవరి 8: బెర్లిన్ స్వేచ్ఛానగరంగా రూపొందించాలని సోవియట్ చేసిన ప్రతిపాదనకు తూర్పు జర్మనీ హర్షం తెలిపింది. పశ్చిమ బెర్లిన్‌పై తమకు అభిప్రాయాలేమీ లేవన్నారు కూడా ఉన్నందుకు తూర్పుజర్మనీ ప్రభుత్వం సంతృప్తిని తెలియజేసింది.

బెర్లిన్‌పై రష్యా చేసిన సూచనకు సమాధానంగా, బెర్లిన్‌లో అగ్ర రాజ్యాల పరిపాలన న్యాయవిరుద్ధమనీ, దీనికి స్వస్తిచెప్పాలనీ తూర్పుజర్మనీ ప్రభుత్వం తెలిపింది.

ఈ పరిపాలనను రద్దు చేయడానికి సంబంధించి అన్నిపక్షాలతోను సంప్రదింపులు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ చర్చలకు శేదీని గాయబాహుల ద్వారా నిర్ణయించుకోవచ్చునని సూచించారు.

పారిశ్రామిక తగాదాలు

హైదరాబాద్, జనవరి 7: సుంటూరులోని హైదరన్ షేవరీ యజమానులకూ అందులో పనిచేసే శ్రీ పి. వి. జార్జాయనకు ప్రాతినిధ్యంవహించేవగరచోటల్ కార్మికుల సంఘానికీ జరిగిన తగాదాను గుంటూరులోని కార్మిక న్యాయస్థానం పరిష్కారానికి నివేదించబడింది.

హైదరాబాదులోని కాజీ మహల్ యజమానికీ అందులో పనిచేసే శ్రీ గులాంఘౌస్‌కు ప్రాతినిధ్యం వహించేదుకోణోద్యోగుల సంఘానికీ వచ్చిన తగాదాను హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానం పరిష్కారానికి నివేదించారు.

దేశంలో చక్కెర మిల్లు యంత్రాల నిర్మాణానికి రెండు సంస్థల స్థాపన

అవసరమైన యంత్ర పరికరాల దిగుమతికి రు 75 లక్షల కేటాయింపు

('ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 7: పంచదార మిల్లుల యంత్రాలు నిర్మించడానికిగాను నిన్న ఇక్కడ రెండు సంస్థలను స్థాపించారు. ఇందుకు అవసరమైన యంత్ర పరికరాలను దిగుమతి చేయడానికి వాటికి 75 లక్షల రూపాయల విదేశీ ద్రవ్యం కేటాయించడం జరుగుతుంది.

నిన్న ఇక్కడ ఏర్పడిన సంస్థలలో (కన్‌ఫ్రాయిమ్స్) ఒకటి దానిలో మూడు సంస్థలకు భాగస్వామ్యం ఉన్నది. వాల్‌చంద్ నగర్, టెక్స్ మాకో, డి. సి. పి పూరీ సంస్థలు కలిసి ఒక సంస్థ ఏర్పాటు చేసినవి. రెండవ దానిలో చెన్నీ అండ్ కంపెనీ, కె. సి. పి. లిమిటెడ్, న్యూఇండియా డెవలప్‌మెంటు కార్పొరేషన్‌లకు భాగస్వామ్యం ఉన్నది.

వాలుగు చక్కెర మిల్లుల స్థాపనకు అవసరమైన యంత్ర పరికరాలను 1960 అక్టోబరు లోగా దేశంలో నిర్మించడానికి ఈ సంస్థలు అంగీకరించినవి. 1961 వ సంవత్సరానికి మరి ఏడు చక్కెర మిలుల యంత్రాలను నిర్మించడం జరుగుతుంది. వాటిలో వాలుగు మిల్లుల యంత్రాలను వాల్‌చంద్ నగర్ సంస్థ, మూడుమిల్లులకు వలసినయంత్రాలను చెన్నీ అండ్ కంపెనీ నిర్మించగలవు.

1961 లో ఉత్తర ప్రదేశ్‌లో నెలకొల్ప సంకల్పించిన బిస్ చక్కెర ఫాక్టరీకి కావలసిన యంత్ర పరికరాలు సంయుక్తంగా నిర్మించి ఇవ్వడానికి కూడా ఈ సంస్థలు అంగీకరించినవి. ఈ ఫ్యాక్టరీకి తక్కిన చక్కెర ఫాక్టరీలలో పెద్దదిగా ఉంటుంది.

చక్కెర మిల్లులకు విదేశీ ద్రవ్యం

ఇదివరలో సూచించినట్లుగా దేశంలో నిర్మించని యంత్ర పరికరాల దిగుమతికిగాను పంచదార మిల్లులకు ఒక్కొక్క మిలుకు 25 లక్షల రూపాయల విదేశీద్రవ్యం కేటాయించడం అవుతుంది.

విదేశీద్రవ్యాన్ని ఈ దిగువ సూచించిన విధంగా మంజూరుచేయడం జరుగుతుంది: 1960-61 లో రు 50 లక్షలు 1961-62 లో రు 150 లక్షలు, 1962-63 లో రు 100 లక్షలు కేటాయిస్తారు.

ఈ సందర్భంలో ఆయా దరఖాస్తుదారుల ప్రాధాన్యం నిర్ణయించేనిమిత్తం రాష్ట్రాల మంత్రులను త్వరలో నే ఢిల్లీలో సమావేశ పరచదమన్నారు.

12 మిల్లుల స్థాపన

లోగడ నిర్ణయించినట్లుగా 8 చక్కెర ఫాక్టరీలను కొక మొత్తం 12 ఫాక్టరీలు దేశంలో స్థాపించడానికి ఈ కార్యక్రమం రూపొందించారు.

మధ్యప్రదేశ్‌లో గోవధ నిషేధం

త్వరలోనే బిల్లు: ముఖ్యమంత్రి ప్రకటన

నాగపూర్, జనవరి 7: అధికంగా ఆహారోత్పత్తిని సాధించేందుకు దేశంలో పశుసంపదపట్ల ఎంతో జాగ్రత్తతీసికోవాలని అఖిలభారతి గోరక్షణ, గోసంవర్ధన మహాసభను ప్రారంభిస్తూ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాస్ నాథ్ కట్జూ చెప్పారు.

ఈ సమావేశాన్ని నాగపూర్‌లోని విదర్భ గోసంరక్షణసంఘం ఏర్పాటు చేసింది. బొంబాయి, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలనుండి విచ్చేసిన ప్రతినిధులకు పైగా హాజరయ్యారు. పార్లమెంటు సభ్యుడు, భారతి సేవక సమాజ్ అధ్యక్షుడు సేఠ్ గోవిందదాస్ అధ్యక్షత వహించారు.

పశువుల రక్షణను గురించి పంచాయతీలు ప్రత్యేక తీర్మానాలు చేయాలని శ్రీ కట్జూ అన్నారు. గోపరిరక్షణకు సంబంధించి మధ్యప్రదేశ్ ప్రభుత్వం త్వరలో నే బిలును తీసుకువస్తుందనీ, ఆవులు, ఎడ్లు పొందలేక ఉపయోగకర పశువులను నిషేధిస్తారనీకూడా ఆయన తెలిపారు.

అబ్దుల్లా అరెస్టు

హైకోర్టు త్రోసివేత

జమ్ము, జనవరి 7: "నేషనల్ ఆఫ్ ఇండియా" (ఢిల్లీ) పత్రికపై సంపాదకుడు, ప్రతిభా ప్రతినిధి ఖాజాశేరం చేశారని షేక్ అబ్దుల్లా పెట్టిన దరఖాస్తును జమ్ము, కాశ్మీర్ హైకోర్టు త్రోసివేసింది.

అబ్దుల్లా తమ విచారణను బదిలీచేయమనికోరుతూ పెట్టిన దరఖాస్తు న్యాయమూర్తి పరిశీలనలో ఉండగా దానిలోని విషయాలను ప్రచురించినందుకు ఈ పత్రికపై చర్యతీసికోవాలని అయన తీర్పును 81 వ కోరారు.

కాశీలో మద్రాసు యువకుని ఆత్మహత్య

వారణాసి, జనవరి 7. హోటరన్ హోటల్‌లో ఒక మద్రాసు యువకుడు నేటి ఉదయం శవమయి వున్నాడు. ఇతనికి 26 సంవత్సరాలుంటాయి. ఇతని వయస్సు 30 పేజీల ఉత్తరం కనుపించింది.

ఇతని పేరు పి యస్. మంగాచారీ అనీ, విరక్తితో ఆత్మహత్య చేసుకున్నట్లు ఆ ఉత్తరం వల్ల తెలిసింది. మద్రాసు 20 సెకండ్ మెయిన్‌రోడ్డు F0 నెం. ఇలు ఆరోగ్యాశ్రమం స్వామి వెంకటేశ్వరావంట అని ఒకచిగువామా, డి బి వాచా 99 కాన్ సబుల్ రోడ్డుమద్రాసు 28, అని మరో చిరునామా ఆధారలను ఇతను ఆ ఉత్తరంలో పేర్కొన్నాడు హోటల్‌లో ఇచ్చిన చిరునామా మాత్రమే ఇతని తండ్రిపేరు శ్రీ మన్నారాయణ, వై. యం వి. ఎ మద్రాసు 4 అని వున్నది.

కలకలానుంచి ఇతను రెండు రోజుల క్రితమే వచ్చాడు. ఇతని శవాన్ని పరీక్షార్థం పంపివేశారు.

దృశ్య-శ్రవణ విద్యా బోధనా పద్ధతి

అనంతపురంలో శిక్షణ

అనంతపురం, జనవరి 8: శాస్త్రవిజ్ఞానం, గణితం, బోధించే ఉపాధ్యాయులకు 10 రోజులపాటు దృశ్య-శ్రవణ విద్యా బోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పెనుకొండ అసిస్టెంటు కలెక్టరు శ్రీ టి. బాలకృష్ణన్, నిన్న దీనికి ప్రారంభం చేసూ విద్య లక్ష్యాలను వివరించారు. వ్యక్తి వికాసం, సాంఘిక అభివృద్ధి, రెండూముఖ్యమని సూచించారు. నూతన ప్రజాస్వామ్యవ్యవస్థలో బోధనా పద్ధతులు మారాలని తెలిపారు.

28 మంది ఇందులో పాల్గొన్నారు. కర్నూలు ప్రభుత్వ శిక్షణ కళాశాల ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. శ్రీ కె. కృష్ణారావు ప్రాగతి మిచ్చారు. శ్రీ కె. శేషు అయ్యంగారు కేంద్రం ప్రాముఖ్యం వివరించారు.

సికింద్రాబాదులో ప్రేలుడు ప్రమాదం

సికింద్రాబాదు, జనవరి 8: ఇక్కడ ఒక వర్క్‌షాపులో 200 గ్యాలనుల పట్టగల ట్యాంకు అతికించుతుండగా దానిమూతి పెద్దధ్వనితో ఊడిపడటంతో కొద్దిలో వెల్డర్‌కు అతని అసిస్టెంటుకు ప్రమాదం తప్పింది. వెల్డర్ ను స్పృహ తప్పినస్థితిలో కె ఇ యం.ఆస్పత్రిలో చేర్చారు. అతని అసిస్టెంటుకు కూడా గాయాలు తగిలాయి.

ఆంధ్రలో రేవుల అభివృద్ధికి కేంద్రం సహాయపడుతుంది

రాష్ట్రప్రభుత్వం జలమార్గాలను వృద్ధిచేసుకోవాలని శ్రీ దాతార్ సలహా

మచిలీపట్నం, జనవరి 6. ఆంధ్ర-మద్రాసులను కలిపే బకింగ్ హాం కాల్వ వంటి వాటిని, ఇతర జలమార్గాలను, రవాణా సౌకర్యాల నిమిత్తం ఆంధ్ర ప్రభుత్వం బాగా అభివృద్ధిపరచాలని కేంద్ర హోంశాఖ ఉపమంత్రి శ్రీ బి. యన్. దాతార్ నిన్న పట్టాభి భవనంలో జరిగిన కాంగ్రెస కార్యకర్తల సమావేశంలో సూచించారు. కేవలఅభివృద్ధినిమిత్తంఆంధ్రప్రభుత్వం ముందువాటిని పర్యవేక్షిస్తే కేంద్రయోడా సహాయపడుతుందని హామీనిచ్చారు.

జిల్లాకలెక్టరు శ్రీ గంగోపాధ్యాయ పాలు మెంటు పభ్యుడు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, ప్రభృతులు సలకలిపివెళ్ళి రేవును చూశారు. మోటార్ లాంచీలో కొంతదూరం సముద్రపు పాయలో ప్రయాణం చేశారు. జాతీయ సంస్థల ప్రతినిధులు విజ్ఞప్తులు సమర్పించారు రేవు అభివృద్ధి చేయాలని కోరారు. తిరువారి పట్టాభి భవనానికి వచ్చి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ దాతార్ ఉపన్యసించారు. శ్రీ గోట్టపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ దాతార్ మాట్లాడుతూ కార్యకర్తలకు రాయకీయ, ఆర్థిక, విషయాలు బాగా అవగాహన కావడానికి వీలుగా ఒక గ్రంథాలయం తరచు విభాగాలు, ఏర్పాటు చేయాలని సూచించారు. కార్మికయువజన, మహిళా విభాగాలు వేరివేరుగా నెలకొల్పాలని కోరారు. గ్రామాల సంగతి ముఖ్యంగా ఆలోచించినా పట్టణాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయదని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రైలుమార్గాలు ఎక్కువగా వేసి పోకళ్ళాలు కలిగించాలని, ఇది అన్ని రాష్ట్రాలకు చాలా ముఖ్యమైన విషయమనీ చెప్పారు.

శ్రీ ఆర్. అచ్యుతరామయ్య వందన మర్పించారు.

అనాథ శరణాలయానికి ప్రారంభం

ఫ్రెంచిపేటలో భారతీయ క్రైస్తవ పరిషత్తువారి అనాథ శరణాలయానికి ప్రారంభించారు. ప్రచారకులకృషిని ప్రశంసించారు. పిల్లలను పరిస్థితులలో పెంచాల్సిన ఆవశ్యకతను వివరించారు. వివిధ మతాలు సమానస్వేచ్ఛ మనుభవించటమే భారతదేశ లక్ష్యమని చెప్పారు.

రెవ. హోలోకెన్ స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ కె. జనార్దన్, శ్రీమతి యం కమలమ్మ ప్రసంగించారు.

తరువాత చిలకలపూడిలోని శ్రీ పొండురంగని మంత్రి దర్శించారు.

మధ్యాహ్నం అదిమ జాతుల, సమావేశంలో శ్రీ దాతార్ ప్రసంగించారు. తిరుమంటి రాధాకృష్ణశర్మ కాంగ్రెస్ అధ్యక్షుడు తలపల్లి ప్రాంతంలో ఎరుక, యానాది, తెగల నివాసగతుల అభివృద్ధికి జరిగిన కృషిని వివరించారు. శ్రీ దాతార్ ప్రసంగిస్తూ వెనుకబడిన జాతుల యువకుల ఉత్సాహాన్ని అభినందించారు. ఇండ్ల స్థలాలు, పొలాలు, ఎక్కడ మంజూరుచేసినా స్వీకరించడానికి సిద్ధంగావాలని సూచించారు. అంబర్ చరఖాలంటి చిన్న పరిశ్రమల సహాయంతో ఆదాయం పెంచుకోవాలని చెప్పారు.

శ్రీ నెహ్రూ వాదం

(1 వ పేజీ తరువాయి)

దులు ఒకే విధంగా వుండాలంటే, ఎవ్వరికీ ఏమని చెయ్యడానికి ప్రోత్సాహం పుట్టదు. పరిశ్రమలు పెరగవు అంతా బట్టి నిశ్చేష్టజీవనంలో పడిపోవలసివస్తుంది.

"భూములకు సంబంధించినంతవరకు సహకారసేద్యం పద్ధతిని అనుసరించడం తప్ప, మనకు ఇంకో గత్యంతరం లేదు మన రైతులకు ఈ పద్ధతి నచ్చలేదని అనేవాళ్లు వున్నారు. కాని వారితో నేను ఏకీభవించ లేకుండా వున్నాను. రైతుకు సరిగా ఈ పద్ధతిని గూర్చి తెలియజేస్తే, అతను మారుమాట వింటాడు.

గ్రామాలను ఉద్ధరించడానికి పంచాయతీలు, సహకార సంఘాలే తారకమార్గాలు. ముందు మనం కట్టబోయే బ్రహ్మాండమైన ఆర్థిక వ్యవస్థకు ఇవి పునాదులు. ఇప్పుడు కమతాలకు పరిమితులను నిర్ణయించడం పని అంతా ఇవన్నట్లుపని గా జరగాలని ఎవ్వరూ అనడంలేదు. ఈ సూత్రాన్ని ఆమోదించి, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం, తన ఎలుబడిలోని పరిస్థితులను చూచుకొని, ఆప్రకారం ఈ పరిమితులను నిర్ణయించుకొనవచ్చు."

అఖిలభారత కాంగ్రెస్ సంఘం అధికారికంగా సమావేశమై భూమిపంపకరణల నివేదికగూర్చి చర్చించిన సందర్భంలో, శ్రీ నెహ్రూ ఆ చర్చలో కల్పించుకొని ఈ మాటలు చెప్పారు ఈ సందర్భంలో జరిగిన చర్చలో మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ కళా వెంకటరావు, శ్రీ వి బి. రాజు, శ్రీ కె. డి. మాలవీయా శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ బదారీదాస్, శ్రీ కె కె షా ప్రభృతులు పాల్గొన్నారు.

కమతాలకు పరిమితులను నిర్ణయించడాన్నిగూర్చి ఇంకా స్పష్టమైన భావాలు ఏమీ కుదరలేదని శ్రీ కళా వెంకటరావు అన్నారు. దేశంలో అధిక ఆహారోత్పత్తిని సాధించడానికి అనుసరించే మార్గాలు ఏమిటో స్పష్టంగా తేలితేనే గాని, ఈ ఉత్పత్తి సాధ్యం నిమిత్తం పెట్టే ఖర్చులవైనం తేలదని శ్రీ వి. బి రాజు అన్నారు

ఇప్పుడు జరుగుతున్న ఈ చర్చలలో నేలిన అంశాలను దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెస్ కార్యవర్గం, భూమి సంస్కరణలనుగురించిన తీర్మానాన్ని తయారు చేస్తుంది.

పరిశ్రమలపై ప్రభుత్వాధ్యర్యం

(1 వ పేజీ తరువాయి

ప్రణాళికను గురించి శ్రీ జె. బి కృపలాని ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ సాగుతున్నప్పుడు శ్రీ నెహ్రూ కల్పించుకుని వైవిధ్యంగా అన్నారు.

శ్రీ ఢేబర్ మాట్లాడుతూ ప్రణాళిక విచారణకోసం నియమించిన ఉపసంఘం ఇంకా చర్చలు సాగిస్తూనే ఉన్నదనీ, నిపుణుల సలహాలుకూడా తీసుకోవడానికి నిర్ణయించారనీ చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి వ్యవసాయోత్పత్తి లోపం అడ్డు వస్తున్నదనీ, అందువలన ద్వితీయ ప్రణాళికానుభవాలను బాగా మననం చేసుకుని తృతీయ ప్రణాళికలో తగు పథకాలను సూచించవలసిన అగత్యం ఉన్నదనీ శ్రీ చవన్ అన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతులలో అభివృద్ధి కార్యక్రమాల అమలును సాధ్యం చేయడం అవసరమని డాక్టరు సంపూర్ణానంద అన్నారు. కాంగ్రెసు వారు ప్రజలకు సోషలిసు సమాజ లక్ష్యాన్ని సరిగా తెలియజెప్పుతూ ఉండాలని వీరు విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి కృషికిమండల కాంగ్రెసు సంఘాలను పరిగా అయత్నం చేయాలని శ్రీమన్ మోహన్‌మిశ్రా అన్నారు.

ఉద్యోగాలు ఎక్కువగా లభించడానికి గాంధీజీచెప్పిన వికేంద్రీకరణం అవసరం అవలంబనీయమని శ్రీ మతి సుచేతా కృపలానీ హెచ్చరించారు పెద్ద పెద్ద పథకాలతో కాలయాపన చేయరాదని ప్రధాన మంత్రి చెప్పాడు, పత్తేర ఫలితాలేయని పెద్ద పథకాలే అమలు అవుతున్నాయని శ్రీమతి కృపలానీ అన్నారు.

శ్రీ బాబూభాయ్‌చిమన్‌లాల్ మాట్లాడుతూ పెద్ద పెద్ద పథకాలు కూడవని అని ప్రయోజనకారులు కావనీ హెచ్చరిక చేశారు.

వ్యవసాయం పట్ల తగు శ్రద్ధను చూపడం జరగడం లేదనీ, వ్యవసాయంపైన ఎక్కువగా వచ్చిందడుగూ లేదనీ, చిన్న నీటివనర్ల నిర్మాణాలను పత్వరమే అయ్యేటట్లు సాగించాలనీ చౌదరి రణబీర్ సింగ్ అన్నారు.

అనుచిత కార్యక్రమ నిర్ణయాలూలంగా వ్యవసాయోత్పత్తి తక్కువ పద్ధతిలో కలిసి వచ్చేటట్లుగా తీర్మానాన్ని సవరించాలని శ్రీ అబ్దుల్ గని సూచించారు.

శ్రీ పలిజాతు సత్యాల్, కాంగ్రెసు పరిపాలన చేస్తున్న జిల్లాల్లో ఆస్తులను స్వాధీనం చేసుకోవడం, ఉండరాదనీ, పెట్టుబడి సమీకరణకు అవరోధంగా లాభాలను పరిమితం చేయరాదనీ, ప్రతి వారికీ ఉద్యోగావకాశం కల్పించాలనీ ఏర్పడాలనీ సూచించేటట్లు తీర్మానానికి సవరణలు ప్రతిపాదించారు.

విదేశీద్రవ్యం పొదుపు కలిసి వచ్చేటట్లుగా వివిధవస్తువుల వాడకాన్నిగూడా తగింపజేయాలనీ, ప్రతి ఒక్కరూ తమ సంపాదనలోంచి విధిగా దేశాభివృద్ధికి కొంత పెట్టుబడి పెట్టేటట్లు ఏర్పాటు అవసరమనీ శ్రీ అదించారు.

స్త్రీ విద్యావ్యాప్తికి ప్రత్యేక జాతీయమండలి ఏర్పాటు

దుర్గాబాయ్ సంఘం సూచన

జీతాలు పెంచాలని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలనే విచక్షణ పోవాలని సిఫార్సు

న్యూఢిల్లీ, జనవరి 8: అనేక సంవత్సరాలవరకు స్త్రీ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలనీ, జాతీయ బాలికా మహిళా విద్యామండలిని వెంటనే ఏర్పాటుచేయాలనీ, స్త్రీ విద్యావ్యాప్తికి రాష్ట్రప్రభుత్వాలు రాష్ట్రమండలులను ఏర్పాటు చేయాలనీ శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అధ్యక్షతను ఏర్పాటుచేసిన జాతీయ మహిళా విద్యాసంఘం సూచించింది.

ఈ సంఘాన్ని భారత ప్రభుత్వము 1958 మే నెలలో నియమించింది. విద్యతు నివేదికలో బాలికా విద్యావ్యాప్తిని గురించి అనేక ముఖ్యమైన సిఫార్సులు చేశారు.

ఈ సంఘం తన సిఫార్సులను మూడు తరగతుల క్రింద వర్గీకరించింది. ఒకటి: ప్రత్యేక సిఫార్సులు, ప్రభుత్వం వీటికి ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి వెంటనే పరిశీలించవలసి ఉంది. రెండు: యితర ప్రత్యేక సిఫార్సులు. మూడు: సాధారణ సిఫార్సులు.

ప్రత్యేకముగా మహిళల బాలికల విద్యా కార్యక్రమాలకు సంబంధించిన సిఫార్సులను మొదటి తరగతి క్రింద చేర్చారు. సాధారణ సిఫార్సులలో మహిళల బాలికల విద్యా కార్యక్రమాలతో బాటు పురుషుల బాలుర విద్యా కార్యక్రమాల అభివృద్ధికి కూడా సంబంధించిన సిఫార్సులను పొందుపరచారు. ప్రభుత్వం యీ క్రింది సిఫార్సులను జరూరుగా పరిశీలించి తక్షణమే అమలు జరపాలని సంఘం సూచించింది.

1, అనేక సంవత్సరాల వరకు స్త్రీ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి, స్త్రీవిద్యా వ్యాప్తిలో ఎదురౌతున్న చిక్కులను అధిగమించి, స్త్రీలకు పురుషులకు చదువులో వున్న తేడాను తొలగించడానికి దృఢ నిశ్చయంతో కృషి చేయాలి.

2. తా దృష్టిలో తయారుచేసిన పథకాలకు పరమ ప్రాధాన్యం ఇవ్వాలి విద్యాభివృద్ధికోసం కేటాయించిన నిధులలోంచి ఇందుకోసం అవసరమైన డబ్బును వెనువెంటనే వెచ్చించాలి.

3. బాలికల మహిళలవిద్యకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక వ్యవస్థను వెంటనే రూపొందించాలి. ఇందుకు తగినంత ప్రత్యేకనిధిని కేటాయించాలి.

4. జాతీయ బాలికా మహిళా విద్యామండలిని ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి.

5. మహిళా విద్య చాలా ముఖ్యమైనదిగ మనకను, దానికి జాతీయ ప్రాధాన్యం ఉందిగనుకను, మహిళా విద్యను సత్వరం విస్తృత పరిచే బాధ్యతను కేంద్రం వహించడం అత్యవసరం. ఈ బాధ్యతను మూడువిధాలుగా నిర్వహించవలసి ఉంది.

ఒకటి దేశంఅంతటా స్త్రీవిద్య సమానంగా అభివృద్ధి అయ్యేటట్లు కేంద్రం చూడాలి. పాఠ్యమైన వంతే త్వరగా బాలురతో సమానంగా బాలికలుకూడా విద్యావంతులయ్యేటట్లు చూడాలి. రెండు కేంద్రం లక్ష్యాలను నిర్దేశించి, మహిళల బాలికల విద్యాభివృద్ధికి సమగ్రమైన పథకాలను రూపొందించడంలో రాష్ట్రాలకు తోడ్పడాలి. మూడు, ఆమోదించిన పథకాలను అమలు జరపడంలో కేంద్రం రాష్ట్రాలకు అధికంగా తోడ్పడాలి.

కేంద్రంలో వ్యవస్థ

6. మహిళా విద్యా వ్యవహారాలు చూడడానికి కేంద్రంలో సంయుక్త విద్యా సలహాదారు హోదాలో ఒక సీనియరు ఉద్యోగిని నియమించాలి.

7. మహిళా విద్యకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి విద్యాశాఖలో ఒక ప్రత్యేక ఉపశాఖను ఏర్పాటు చేయాలి. ఈ ఉపశాఖ సంయుక్త విద్యా సలహాదారు ఆజమాయిషీలో వుండాలి. ఈ సంయుక్త విద్యా సలహాదారు జాతీయ బాలికా, మహిళా విద్యామండలిలో సభ్యుడునూ, దానికి కార్యదర్శీలయి వుండాలి.

8. బాలికా మహిళా విద్యావ్యాప్తికి రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర మండలులను ఏర్పాటుచేయాలి. సంయుక్త డైరెక్టరుగా ఒక మహిళను నియమించి బాలికా మహిళా విద్యావ్యవహారాలను ఆ మెకు అప్పగించాలి. మహిళల విద్యకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను రూపొందించి నిర్వహించే బాధ్యతను ఆమెకుపప్పగించాలి.

9. మహిళా విద్యావ్యాప్తిలో ప్రజలు, ఉపాధ్యాయ సంస్థలు స్థానిక సంస్థలు అధికార ప్రమేయం ఉన్న సంస్థలూ అన్నీ సహకరించేటట్లు తీర్మానాలు చేయాలి.

10. వ్యక్తుల సహకారం తగినంతగా లభించనప్పుడు, మహిళా విద్యను అభివృద్ధిపరచడానికి ప్రభుత్వమే ప్రత్యేక చర్యలకు పూనుకోవాలి. ఇందుకోసం తన ఆజమాయిషీలో ప్రత్యేక సంస్థలను నెలకొల్పాలి.

11. ద్వితీయ ప్ర

శ్రీహరికోట యానాదుల స్థితిగతుల అభివృద్ధి

కేంద్రమంత్రి దాతార్ హామీ: అటవీశాఖకు వెట్టి చాకిరి చేస్తున్న వార్త అసత్యం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జనవరి 4: "శ్రీహరికోటలోని యానాదులను బలవంతపెట్టి అక్కడి అటవీశాఖ తన పనులన్ని చేయించుకొంటున్నదని, వారికి సరియైన వేతనాలివ్వడంలేదనీ, వచ్చిన ఫిర్యాదులో సత్యంలేదు" అని శ్రీహరికోటలోని కొత్త చేనులో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ కేంద్ర ప్రభుత్వ అంతరంగిక వ్యవహారాలశాఖలోని మంత్రి శ్రీ దాతార్ వెల్లడిచేశారు.

ప్రభుత్వానికి విన్నపాలు అందచేసే వారు ఏవైనా అభియోగాలు తెచ్చేముందు వాటిలోని సత్యాసత్యాలు విచారించడంఉచితమనికూడా అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లోని ఆదివాసులు, వెనుకబడిన వరాల వారి స్థితిగతులను పరిశీలించే నిమిత్తం పర్యటిస్తూ శ్రీ దాతార్ ఈనెల 2 వ తేదీ సూళ్లూరుపేట చేరుకొన్నారు. సూళ్లూరుపేటలో మంత్రికి జిల్లా కలెక్టరు, శ్రీ వి. శ్రీనివాసాచారి, జిలా ఆటవీశాఖాధికారి శ్రీ ముంతాజ్ అలీ, సూడూరు డెప్యూటీ కలెక్టర్ శ్రీ బాలకృష్ణమూర్తి, స్థానిక ప్రముఖులు స్వాగతమిచ్చారు. శ్రీ దాతారి తో రాష్ట్ర సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ ఎం. చంద్రశేఖర్, కాకినాడ ప్రాంతీయ ఆటవీ అభివృద్ధి అధికారి శ్రీ చెట్టి కూడా పర్యటించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ రేపాల లక్ష్మీనరసారెడ్డి, శ్రీ వి. అంజనప్ప కూడా మంత్రితో పర్యటించారు.

2 వ తేదీ ఉదయం శ్రీ దాతార్, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పడవలో తడనుండి శ్రీహరికోట ద్వీపాలకు వచ్చారు. పడవకొత్తచేనుచేరగానే ద్వీపవాసులు జయజయ ధ్వానాలతో వారికి స్వాగతమిచ్చారు. పుష్పమాలలంకృతులను చేసి ఊరేగింపు చేశారు.

కొత్తచేనులో ఏర్పాటయిన బహిరంగ సభలో శ్రీ ఇ. వేణుగోపాలరెడ్డి, శ్రీ వెన్నలకంటి రాఘవయ్య, శ్రీ ఇ. పట్టాభిరామిరెడ్డి వినతి పత్రాలు చదివారు. శ్రీహరికోట ద్వీపాలు పరైన రాకపోకల వసతులు లేనికారణంగా చాల వెనుకబడి ఉన్నవనీ, యిక్కడి విష జ్వరాలు చాలా మేర్పరచుకొని ఉన్నాయనీ వీరు పేర్కొన్నారు. సూళ్లూరుపేట నుంచి యీ ద్వీపాలకు వెంట నే రవాణా ఏర్పాటుచేయించాలనీ, ద్వీపంలో ఆరోగ్య పథకాలను అమలుచేసి విష జ్వరాలను నిర్మూలించాలనీ, వైద్య, విద్యావిషయక వసతులను వృద్ధి చేయాలనీ, సహకార సంఘాలను ఏర్పాటు చేయాలనీ, పంటభూములను స్వంత భూములు లేనివారికి పంచియివ్వాలనీ, విద్యుత్ సరఫరా వసతులను కలిగించాలనీ కూడా వీరు సూచించారు.

శ్రీ దాతార్‌కు స్వాగతం చెబుతూ జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి, పరైన రాకపోక వసతులు లేకపోవడమే యీ ద్వీపాల ప్రస్తుతస్థితికి కారణమని, అయితే యిక్కడివారి స్థితిగతులు ప్రభుత్వానికి తెలియదని అనుకోరాదనీ, యీ ప్రాంతం అభివృద్ధికి యిప్పటికే ప్రభుత్వం ఎంతో కృషిచేసిందనీ, యిక ముందుకూడా ఎక్కువగా కృషి చేస్తుందని వారన్నారు. ప్రస్తుతం యీ ద్వీపంలో 8 మంచినీటిబావులు, ఒక ఆయుర్వేద వైద్యశాల, అక్కడక్కడ పంక్షేమ పాఠశాలలు ఉన్నాయనీ వ్యవసాయాభివృద్ధికి ఋణాలరూపంలో, రు. 50 వేల మేర ప్రభుత్వం సహాయం చేసిందనీ వివరించారు.

మంత్రి శ్రీ దాతార్ మాట్లాడుతూ తామీ ప్రాంతానికి రావాలని కొంతకాలంగా అనుకొంటున్నామనీ ఆ కోరిక యీ వాటికి ఫలించినందుకు చాలా సంతోషంగా ఉన్నదనీ అన్నారు. తామిక్కడికి రావడం యీ ప్రాంతం పట్ల కేంద్రప్రభుత్వానికున్న శ్రద్ధకు నిదర్శనమన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధి విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు కొనసాగుతున్నాయని కూడా వారన్నారు.

శ్రీ దాతార్ ఇంకా ఇలా అన్నారు "భారత దేశంలోని వివిధ జాతులలో మీది అతి పురాతనమైనది. మీకు 1800 సంవత్సరాల చరిత్ర ఉన్నది. అసలు, యానాది అనే పదం 'ఆనాది' అనే శబ్దంలోంచి వచ్చింది 'ఆనాది' అంటే మొదలు లేనిదిఅని అర్థం. అంటే ఆనాదులుగా మీరు సృష్టికర్తలోనే ఒకరిన్నమాట భారతి జాతిలో మీరూ ఒక భాగం. మీ సంగతి ప్రభుత్వం పట్టించుకోవడం లేదనికాని, మీ బాగోగులు విచారించడం లేదనికాని భావించకండి. మీ క్షేమంకోసం అనేకమంది పాటుపడుతున్నారు. పారిమెంటులోని మీ ప్రతినిధులు మీ స్థితిగతుల అభివృద్ధికి అవిరామంగా కృషి చేస్తున్నారు. స్వతంత్రం వచ్చినప్పటినుంచీ ప్రభుత్వం హరిజనులకు, గిరిజనులకు మహాత్మాగాంధీ రూపొందించిన పథకాలమలు చేస్తోంది ఆదివాసులకోసం ప్రత్యేక పథకాలమలు చేస్తున్నాం. హరిజనులు 'అంటరాని తనం'వల్ల బాధపడుతున్నారు. సంఘం సహకారంతో ప్రభుత్వం అంటరాని తనాన్ని రూపుమాపేందుకు ప్రయత్నిస్తోంది.

మొదటి ప్రణాళికలో యీ వరాలవారి అభివృద్ధికి వందకోట రూపాయలు ఖర్చుపెట్టాం. రెండవ ప్రణాళికలో 90 కోట్లు ఖర్చుపెడుతున్నాం. వచ్చిన ఫలితాలోనూ మీకు ఉచిత విద్యావసతి లున్నవి కళాశాలల్లోని యీ వర్గాల విద్యార్థులకు ఉచిత వేతనాల రూపేణా 2½ కోట రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టింది. ఇందులో 1 కోటి రూపాయలు హరిజన బాలురకు బాలికలకు చెందుతాయి మీ సమస్య లన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది మీ సమస్యలను పరిశీలించేందుకు ఆదివారమయిన శుక్రవారం వంటనే తీసుకొంటాం. అవసరమయినన్ని మంచినీటిబావులు త్రవ్వించే ప్రయత్నము చేస్తాం. అవసరమయినంతమంది పిల్లలు ముందుకుపస్తే పాఠశాలలు తప్పక ప్రారంభిస్తాం. వివిధ జాతులవారికి కలిసి ఒకే వసతిగృహం కావలకొల్పడం మంచిపని. ఈ సూచనను ప్రభుత్వం ఇదివరకే ఆమోదించింది అమలు జరుపుతుంది కూడాను"

"ఆటవీ ఉత్పత్తి సహకార సంఘాలు బొంబాయి రాష్ట్రంలో విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఇవి సమీపకాలంలో మీ రాష్ట్రంలోకూడా యీ సంఘాలు నెలకొల్పుకోండి వైద్య వసతులు విషయంలోకూడా కాయకల్పులు ప్రయత్నిస్తూనే ఉన్నాం."

"మీ ద్వీపానికి రవాణాసౌకర్యం విషయం కూడా మీ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. దీని వల్ల మీకు మీకూ కూడా లాభం కలుగుతుంది. ఇది సాధ్యపడేందుకు నేను కూడా చేయగలిగిన దంతా తప్పకుండా చేస్తాను"

"మీలో చాలా మంది యీ ద్వీపం దాటి కదలలేదంటే విచారం కలుగుతోంది. మీ కందరికీ తగిన వృత్తి సౌకర్యాలు కల్పించాలనీ ముఖ్యంగా స్త్రీలకు గృహ పరిశ్రమలు నెలకొల్పాలని మాకు ఆతురతగా ఉన్నది. ఈ ద్వీపాలను షెడ్యూల్ ప్రాంతంగా నిర్ణయించాలంటే కొన్ని ఇబ్బందులున్నవి. కాని, ఆచరణంగా నిర్ణయించకపోయినా సాధారణంగా ఆ ప్రాంతాలకు లభించే వసతులన్నీ మీ ద్వీపాలకు కూడా కల్పించేందుకు కృషి చేస్తామని హామీ యిస్తున్నాను. మీ సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఎల్లప్పుడూ ప్రధానంగానే ఉంటవి."

ఆటవీ అభివృద్ధి అధికారి శ్రీ చెట్టి మాటాడుతూ శ్రీ హరికోట ఆటవీశాఖ ఉద్యోగులకు కొత్త బంగళాలు కట్టిస్తామన్నారు. ఈ ద్వీపంలో యీశాఖ యిప్పటికే ఎంతో పనిచేసిందని ఇకముందుకూడా అంతకన్నా ఎక్కువగానే చేస్తుందని ఇక్కడి వాస్తవ్యులకు ఆశకే పగుపాయాలు త్వరలోనే లభిస్తాయనీ అన్నారు.

తరువాత శ్రీ దాతార్ కొత్తచేనులోని సంక్షేమ పాఠశాల ఆవరణంలో 42 మంది స్త్రీలకు చీరలు పంచియిచ్చారు. చిన్నపిల్లలకు మిఠాయిలు పంచారు స్థానికి పెద్దవారికి సామగ్రి కొనుక్కొనే నిమిత్తం రూ. 250 యిచ్చారు. తిరవంతిరం లో తిచేనులోని పేటలోనూ, జోనంగి పాలెంలోను పర్యటించి అటవిశాఖ కార్యకలాపాలు, ద్వీపవాసుల స్థితిగతులు పరిశీలించారు

శ్రీ బి.ఎస్. దాతార్ వెంకటాచలం అభివృద్ధి మండలం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంలో అభివృద్ధి మండలం సిబ్బంది కార్యాలయం ఆవరణలో స్థానిక పరిశ్రమల, వ్యవసాయిక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది. మంత్రి కార్యాలయాన్ని చేరుకోగానే జిల్లా ప్రణాళికోద్యోగి శ్రీ పి. మల్లికార్జునం, బి. డి. ఓ శ్రీ మాన్‌సింగ్ స్వాగతమిచ్చి కార్యాలయంలోని వివిధ విభాగాలను వారికి చూపించారు. అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వెంకటాచలం అభివృద్ధి కేంద్రంలోని ములుమూడి గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో తయారవుతున్న మేలురకపు తుంగ చాపలో ఒకదానిని మంత్రికి సమర్పించాను.

ఇక్కడికి 9 మైళ్ల దూరంలో ఆటవీశాఖ నిర్వహిస్తున్న ముంతిమామిడితోపును కేంద్రమంత్రి శ్రీ దాతార్ నిన్న ఉదయం సందర్శించారు. ఈ తోపులో ముంతిమామిడితో పాటు సరుకుచెట్లను మంచిరకం పచ్చిగడ్డిని కూడా అటవీశాఖ పెంచుతోంది అటవీ అభివృద్ధి అధికారి శ్రీ చెట్టి మంత్రికి యీక్కడివిషయాలు వివరించారు. ఎక్కువ ఆహార విలువగల పచ్చిగడ్డిని పెంచడానికి తాము ప్రయత్నం చేస్తున్నామనీ, ఇది పశువుల ఆరోగ్యానికి ఎంతో తోడ్పడగలదనీ వారన్నారు.

నెల్లూరుకు దాతార్ ఆగమనం

నెల్లూరు, జనవరి 4. నెల్లూరు జిలాలోని వెనుకబడినజాతుల స్థితిగతులను తెలుసుకు నేందుకు పర్యటిస్తూ కేంద్రమంత్రి శ్రీ బి.ఎస్. దాతార్ నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు.

రవాణారంగంలో మంత్రికి జిల్లా ఉద్యోగులను ప్రముఖ అధికారులను కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి పరిచయం చేశారు.

రవాణారంగంలో శ్రీ దాతార్ పరుకలను యూనియనులను అనేకమందిని కలుసుకొని వారితోపాటు ప్రభుత్వం అలపటి నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.

ఆతరువాత శ్రీ దాతార్ జిలా ఉద్యోగులతో గోష్ఠిలో పాల్గొన్నారు.

బాలవిహార్‌కు ప్రారంభోత్సవం

నెల్లూరు విక్టోరియా జూబిలీ ఆసుపత్రికి, అనుబంధంగా నిర్మించబడిన 'బాలవిహార్'ను కేంద్రమంత్రి శ్రీ బి.ఎస్. దాతార్ నిన్నరాత్రి ప్రారంభించారు. బాలవిహార్ భవననిర్మాణానికి రూ 15,000 ఖర్చయింది. ఇందులో సగంభాగాన్ని ప్రభుత్వం భరించి స్థానిక అభివృద్ధి పథకాల కార్యక్రమం క్రింద భవన నిర్మాణ బాధ్యతను వహించింది పార్లమెంటు సభ్యులు శ్రీ రేపాల లక్ష్మీనరసారెడ్డి రూ 8,500 విరాళంగా యిచ్చారు. కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ రూ 1,000 శ్రీ కుందాల రమణారెడ్డి రూ 1,000 విరాళాలు యిచ్చారు.

ప్రారంభోత్సవ సందర్భంలో ఏర్పాటయిన సభలో ఉపన్యసిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి బాలవిహార్ ప్రయోజనాలను, నిర్మాణ వివరాలను తెలిపారు. శ్రీ దాతార్ మాటాడుతూ గాంధీజీ సేవా తత్వం సంఘ సేవకులకు మార్గదర్శకం కావాలన్నారు. దేశంలో ప్రజలు కనపడని పనిచేయడం లేదనీ వారి మనస్సులకూడా ఉండవలసినంత స్వచ్ఛంగా ఉండటం లేదనీ అన్నారు. ప్రచారం, ప్రకటనలు లేకుండా సంఘ సేవ జరగాలని ఉద్బోధించారు శ్రీ రేపాల లక్ష్మీనరసారెడ్డి వందన సమర్పణతో సభముగిసింది.

బాలవిహార్‌కు రేపాలకు మిత్రమ్మ బాలవిహార్ అని పేరుపెట్టారు. ప్రారంభోత్సవంలో వీరి చిత్రపటాన్ని కూడా శ్రీ దాతార్ ఆవిష్కరించారు. బాలవిహార్ నిర్మాణ బాధ్యతను వహించిన జిల్లా సేవా సమాజం (గిల్ ఆఫ్ సర్వీస్) దాని నిర్వహణ బాధ్యతను కూడా వహిస్తుంది.

అంబరు చరఖా కేంద్రం సందర్శన

శ్రీ బి. ఎస్. దాతార్ నిన్న సాయంత్రం ఇక్కడి పోలీస్ లైన్లలోని అంబర్ చర్కా కేంద్రాన్ని సందర్శించారు. మంత్రికి జిలా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి. అనంద్ రావ్ కేంద్ర నిర్వాహకులు శ్రీ మతి విమలా ఆనంద్ రావ్ స్వాగతమిచ్చారు.

పోలీసుల కుటుంబీకుల కోసం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పతి శ్రీమతి విమలాఆనంద్ రావ్ యీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కేంద్రం లో 40 రాట్నాలున్నవి. కేంద్ర పర్యులకు వాటిపట్ల ప్రతిపేలా 20, 30 రూపాయల ఆదాయం లభిస్తోంది

శ్రీ దాతార్ యీ కేంద్రం పని చేస్తున్న విధానాన్ని పరిశీలించారు దానిని సమర్థత నిర్వహిస్తున్నందుకు తద్వారా పోలీసు కుటుంబీలకు సాయం చేస్తున్నందుకు నిర్వాహకులు శ్రీమతి విమలాఆనంద్ రావ్‌ను ప్రశంసించారు.

విజయవాడకు ప్రయాణం

శ్రీ బి. ఎస్ దాతార్ యీరోజు రాత్రి కలకత్తా మెయిల్‌లో విజయవాడకు వెళ్ళారు

ఈరోజు, నిన్న శ్రీ దాతార్ యీ జిల్లాలో పర్యటించారు. పర్యటనలో గిరిజనవాసుల సంఘాలను, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను శ్రీ దాతార్ చూశారు వీరితో రామ్ సంఘసంక్షేమ శాఖాధికారి శ్రీ ఎ. చంద్రశేఖర్, కాకినాడ మండలం ఆటవీ అభివృద్ధి అధికారి శ్రీ చెట్టి, పార్లమెంటు సభ్యులు శ్రీ రేపాల లక్ష్మీనరసారెడ్డి, శ్రీ బి. అంజనప్ప, కూడా పర్యటించారు.

స్వామి అభయానంద నిర్యాణం

రాజమండ్రి, జనవరి 6: స్వామి అభయానంద నిన్న ఉదయం రామనామ సంకీర్తనంచేస్తూ నిర్యాణం చెందారు. వీరికి 70 ఏండ్లు.

పూర్వాశ్రమంలో వీరు ఈ తాలూకాతాటికొండ గ్రామకరణంగా వుండేవారు. 1922 సహాయ నిరాకరణోద్యమంలో చేరి, ఆ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చారు. కోరుకొండ ఆచార్లు అని ప్రసిద్ధిచెందారు. దరిమిలా సన్యాసించి, పరిపూర్ణ పాటు ఆరవిందుని శుశ్రూషచేశారు. ఆ మీదట ఇక్కడే పేదలమధ్య నివసిస్తూ సద్బోధతో కాలం గడిపారు. (స్వ. వి.)

పూర్వుల్లో మంచిని గ్రహించాలి

చెడును వదలివేయాలని విద్యార్థులకు దాతర్ విజ్ఞప్తి

నెల్లూరు, జనవరి 4 కేంద్రమంత్రి శ్రీ దాతార్ యీరోజు పాయంత్రం ఇక్కడి హరిజన సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. వసతిగృహ నిర్వాహకులు శ్రీ ఇ. పట్టాభిరామిరెడ్డి వారికి వసతి గృహంలో వివిధ ఏర్పాట్లను చూపించారు.

ఈ వసతిగృహం రాష్ట్రంలో ఉన్న ఇటువంటి సంస్థలన్నింటికన్నా పెద్దదనీ ఇందులో దాదాపు 552 మంది విద్యార్థులున్నారనీ వారిలో బ్రాహ్మణులతో సహితం అన్నివర్గాల వారూ వున్నారనీ శ్రీ పట్టాభిరామిరెడ్డి మంత్రికి తెలియజేశారు.

విద్యార్థుల నుద్దేశిస్తూ శ్రీ దాతార్ అన్నివర్గాల విద్యార్థులకు కలిసి వసతి గృహం ఏర్పాటుచేయడం ముదావహమనీ, ఇది ఎంతో సబబైన పనిఅని అన్నారు. ఇటువంటి సంస్థను నిర్వహిస్తున్నందుకు శ్రీ పట్టాభి రామిరెడ్డిని ప్రశంశించారు. కుల, మత, విభేదాలు లేని సమాజాన్ని రూపొందించుకోవాలనీ బాలులందరూ తాము ఒకతల్లిబిడ్డలనే భావాన్ని కలుగుచుకొని, తామెవరికీ అక్కరలేని వారమనే అభిప్రాయాన్ని విడనాడాలనీ తిమలను ద్వేషించేవారికూడా సహవాసంలోను ప్రేమతోను మార్చాలనీ అన్నారు మన పూర్వులలోని చెడును విడిచిపెట్టి, వారిలోని మంచిని మాత్రం గ్రహించి, అంధకారంనుండి వెలుతురుకు రావాలనీ, అన్నారు.

ప్రభుత్వం హరిజనులను ఆర్థికంగానూ ఇతరత్రానూ ముందుకు తీసుకు రావడానికి ప్రయత్నిస్తోందనీ, అనుకున్న దానికంటే ముందుగానే వారి జనులుఅభివృద్ధి కావగలరనీ, శ్రీ దాతార్ ఆశించారు.

శ్రీ దాతార్ ఉపన్యాసం ప్రారంభిమయ్యేముందు విద్యార్థులు ప్రార్థన చేశారు. సుప్రకృతి కోకిలు చదివారు.

ప్రభుత్వ సహాయం వినియోగించుకోండి

సిద్ధిపురం యానాదులకు దాతార్ సలహా

నెల్లూరు, జనవరి 4: ప్రభుత్వం తమకు చేస్తున్న సహాయాన్ని సంపూర్ణంగా వినియోగించుకొని జీవనాభివృద్ధికి తోడ్పడవలసిందిగా సిద్ధిపురం యానాదులకు కేంద్ర మంత్రి శ్రీ బి. ఎస్. దాతార్ నిన్న విజ్ఞప్తిచేశారు.

నెలూరుకు పదిహేడు మైళ్ళ దూరంలో సిద్ధిపురంలో శ్రీ వెన్నలకంటి రాఘవయ్య రెండువేలమంది యానాదులు సభ్యులుగా ఒక కాలనీ నిర్వహిస్తున్నారు. దీని కొనుగోలు ఉన్న రెండువందల ఎకరాల క్షేత్రాన్ని ఈ యానాదులు సాగుచేసి కొంటున్నారు వీరి కాలనీలో వ్యవసాయ గిడ్డంగి పాఠశాల, దేవాలయంకూడా ఉన్నవి. వారు పండ్లు వ్యవసాయంతోపాటు చాపల అల్లికం మొదలయిన కుటీర పరిశ్రమలనుకూడా నిర్వహిస్తున్నారు ఆధ్యాత్మికానాన్ని వీరు పూర్తిగా నిషేధించుకొన్నారు. నెల్లూరు జిలాలో పర్యటిస్తున్న సందర్భంలో యీ సంఘాన్ని సందర్శించినప్పుడు శ్రీ దాతార్ పై విజ్ఞప్తి చేశారు.

శ్రీ దాతార్ తమ కూడెం చేసుకొనగానే యానాదులు వారికి స్వాగతమిచ్చి ఊరేగింపుతో తీసుకుపోయారు మంత్రి గూడెంలోని వివిధ వసతులను వీరు సాగుచేస్తున్న భూమిని చూశారు

శ్రీ దాతార్ మాట్లాడుతూ, అనధికార సంఘాలు సహకారి స్థితి ప్రభుత్వం చేయగల మహత్తర కార్యాలకు యీ సంఘం ఒక నిదర్శనమన్నారు. ఇక్కడి అనేకమంది ఆదివాసులు ఆర్థికంగా పదకొండు, వసతులు ఉన్నందుకు కనుక్కోగా ఇక్కడివారు మద్యపానం నిషేధాన్ని పూర్తిగా అమలు జరుపుకొంటున్నందుకు సంతోషం వెలిబుచ్చారు. ఇక్కడి స్త్రీలు కూడా ఏదో ఒకపని చేసుకొంటూ తమ కుటుంబ ఆదాయాలను వృద్ధి చేసుకొంటున్నందుకు సంతోషించారు ఇక్కడివారిలో నవచైతన్యం, నవజీవన విధానం ఉద్భవించడం హర్షదాయకమని, యిటువంటి సంఘాలు దేశమంతటా అవతరించాలనీ, యిక్కడి యీ పూరిగుడిసెలస్థానే అవతరించాలనే చక్కటి గృహాలు అవతరించగలవని తాను ఆశిస్తున్నానీ, యిటువంటి ప్రదేశాలు నిజంగా యాత్రస్థలాలనీ అన్నారు. భారతదేశంలో అందరు సమసమాజం అలవరచుకొని, ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని సంపూర్ణంగా వినియోగించుకొంటూ దేశాభివృద్ధికి పాటుపడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సభానంతరం శ్రీ రాఘవయ్య యీ సంఘంవారు తయారుచేస్తున్న తుంగ చాపను మంత్రికి సమర్పించారు.

వ్యవసాయశాస్త్రంలో ఎం. ఎస్. సి. డిగ్రీలు

వాల్తేరు, జనవరి 5: కీయుతులు కె ఎల్. నారాయణ, ఎ. పేరాజు వ్యవసాయశాస్త్రంలో ఎం. ఎస్. సి. డిగ్రీకి అర్హులని ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సిండికేటు సిఫార్సు చేసింది. వీరిద్దరికీ ప్రథమ శ్రేణిని ఇచ్చింది.

దేశాభ్యుదయానికి కాంగ్రెస్ ప్రభుత్వంచేస్తున్న కృషి

కాకినాడ సభలో శ్రీ బి. ఎస్. మూర్తి ప్రసంగం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

కాకినాడ, జనవరి 4: "కాంగ్రెసు పదకొండు పంచవర్షములు పరిపాలనలో జేశేమునకు చేయనిదేమి అంటూ ప్రతివారు ప్రశ్నిస్తారేగాని, బాధ్యతగల పౌరుడుగా ప్రతి వ్యక్తి తాను నివసించదలచిన ధర్మసీమలో ప్రశ్నించుకొనకపోవటము శోచనీయము, కాబట్టి ముల దాస్యము తరువాతి కాంగ్రెసు పరిపాలనను స్వీకరించింది. కాంగ్రెసు గారడీ చేయలేదు. నియంతృత్వము ద్వారా పరిపాలన సాగించటానికి యిష్టపడదు. తరతరాలనుంచి వస్తున్న మన సంప్రదాయములు విజ్ఞతతో, ప్రజల హృదయాలను చూరగొని, ప్రజలను నిరోధించకుండ ఈ పదకొండు పంచవర్షములనుంచీ పరిపాలన చేస్తున్నది

దేశములోనిదారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని తొలగించటానికి బ్రహ్మాండమైన పథకాలను ఆచరణలు పరుస్తూ, నీటి వసతులను, విద్యుచ్ఛక్తిని వృద్ధి చేసింది. నూటికి అయుదుగురు మాత్రం చదవగలిగినవారున్న ఈ దేశములో నేడు చదవగలిగిన వారిసంఖ్య 18% కు వచ్చిందంటే అది సామాన్యమైన కృషికాదు. ప్రజలను సమైక్యముచేసి పురోగమిస్తున్న కాంగ్రెసు కృషిని పండితించటము ఆంధ్రులకు మాత్రమే అవుతుంది, అని భారత ప్రభుత్వ సమాజికాభివృద్ధి మంత్రివర్యులు పార్లమెంటరీ కార్యదర్శి కాకినాడ నియోజకవర్గపు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ బి. ఎస్. మూర్తి బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఈసభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ యం. తిరుమలరావు అధ్యక్షతవహించారు.

పెహలూ అపూర్వమైన సామాజముతో బ్రహ్మాండమైన పాలనంగా కార్యక్రమాన్ని పాగిసున్నారనీ యింతకు ముందు చేశారు, రహస్యలలో తిప్పుమరెవ్వరూ సాగటములేదనీ, మన కార్యక్రమాలను ప్రజలను నిర్బంధించకుండ, వారి యిచ్ఛకు ప్రాధాన్యమిచ్చి నిర్వహిస్తున్నామనీ శ్రీ తిరుమలరావు అన్నారు. అందరికు సంతృప్తికరముగా ఏపనీ ఎప్పుడూ ఒక్కసారిగా జరగదు. క్రమముగా ప్రతివారూ ఈ ప్రణాళికల ఫలితాలను పొందగలుగుతారు, అనికూడా ఆయనన్నారు.

మొదట నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిల్లాప్రగడ రామచంద్రరావు శ్రీ మూర్తికి స్వాగతము చెప్పారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీదంటుభాస్కర రావు కాపవ సభ్యుడు శ్రీ పల్లంరాజు సానికంగా మురికివాడల నిర్మూలనకి, రేవు అభివృద్ధి మొదలైనవాటిని గురించి ప్రసంగించారు. శ్రీయుతులు జి జె శామ్యుల్ జ్ఞానానందకవి ప్రశంసాపద్యాలు చదివారు. నగర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చింతా సుబ్బారావు వందనా లర్పించారు.

ఆది ఆంధ్ర సంఘం సమ్మానం

శ్రీ మూర్తికి నగర ఆది ఆంధ్ర సంఘము రెచర్ల పేటలో సమ్మాన సభను సమర్పించింది. ఈ సభకు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దంటు భాస్కర రావు అధ్యక్షత వహించారు. ఆది ఆంధ్రసంఘము అధ్యక్షుడు శ్రీ పచ్చిపాల రామస్వామి స్వాగతము చెప్పారు.

లక్షమంది హరిజన యువకులు సమైక్యముగా ముందుకు వచ్చినచో అస్పృశ్యతనిను ఈ దేశము నుండి తుడిచిపెట్టగలరని ఆశ వ్యక్తపరచారు. సమాజికాభివృద్ధి కార్యక్రమము ద్వారా అభివృద్ధిని సాధిస్తున్నాము. హరిజనోద్ధరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు కొన్ని కోట్ల రూపాయలను ఖర్చుపెడుతున్నాయి. ఈ అవకాశాన్ని హరిజనులు సక్రమంగా ఉపయోగించుకోవాలేగాని, కాంగ్రెసుపట అసంతృప్తిని వెల్లడించరాదు, అని ఆయన అన్నారు.

శ్రీ డి. బాగయ్య మాణము రేచర్ల పేటలో పారిశుద్ధ్యాన్ని వృద్ధిచెయ్యాలనీ, పన్నులు తగ్గించాలనీ పురపాలక సంఘాన్ని అడిగారు. దానికి వైర్మన్ శ్రీ దంటు భాస్కరరావుగారు ఉచిత రీతిని సమాధానమిచ్చారు.

పిమ్మట శ్రీ మూర్తి బ్యాంకుపేటలో ఆదిఆంధ్ర సంఘము ఏర్పాటు చేసిన సభలోకూడా ప్రసంగించారు. మురికి పేటల నిర్మూలనానికి ప్రభుత్వము రెండవ ప్రణాళికలో 20 కోట్ల రూపాయల కేటాయించిందనీ, క్రమక్రమ కార్యక్రమాలు యిద్దుట అమలు జరుగుతాయనీ అన్నారు. బ్యాంకుపేట ప్రజలకు సేవ చేసిన శ్రీకాంతయ్యగారవార్థము ఈ పేటను "కాంతయ్యపేట"అని పిలిచే భావుంటుందని సూచించారు.

హరిజన విద్యార్థుల కర్తవ్యం

హరిజన వసతి గృహములో మాటాడుతూ, శ్రీ మూర్తి హరిజనవిద్యార్థుల సహాయానికి కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వము కోటి రూపాయలు కుపైగా వచ్చినప్పటికీ దానికి తగినట్లుగా హరిజన విద్యార్థులు అభివృద్ధిని సాధించలేక పోతున్నారనీ అన్నారు. హరిజన విద్యార్థులలో కృతార్థుల శాతము తగ్గిపోతున్నందుకు విచారమును వెల్లడించారు. స్వదేశీయ డాక్టరు అంటే దక్షరులే హరిజన యువకులు పాండితీ ప్రజలకు సాధించాలన్నారు.

శ్రీ బి. ఎస్. మూర్తి రోటరీక్లబ్ ఆధ్వర్యమున జరిగిన సభలోకూడా ప్రసంగించారు. క్లబ్ అధ్యక్షుడు డాక్టరు కస్తూరి వెంకటాచలం శ్రీ మూర్తిని సభ్యులకు పరిచయము చేశారు. కార్యదర్శి శ్రీ విశేశానంద మూర్తి వందనసమర్పణ చేశారు.

శ్రీ మూర్తి శ్రీ శ్రీరేవులో పాల్గొనడు కుర్రమ్మ ప్రాథమిక పాఠశాలకు శంకుస్థాపన చేసి బాలుడెవలెప్‌మెంటు కార్యాలయాన్ని తనిఖీచేశారు గొలలమామిడాలలోనూ, యానాం దినపోషక సమాజములోను జరిగిన సభలలో ప్రసంగించారు

కాంగోలో తిరుగుబాటు

బెల్జియం సైనికులచే అణచివేత

లియోపాల్డ్‌విల్, జనవరి 7: బెల్జియం కాంగో రాజధాని నగరమైన లియోపాల్డ్‌విలిలోను మరి కొన్ని పరిసర ప్రాంతాలలోను ఆఫ్రికనులు చేసిన తిరుగుబాటును బెల్జియం సైనికులు అణచివేసింది. నేడు అక్కడక్కడా స్వల్పంగా సంఘర్షణలు జరిగినట్లు తెలుస్తోంది.

రాజధాని 180 మైళ్ళదూరంలో ఉన్న తిస్విలీ నగరంలో కూడా తిరుగుబాటు జరిగింది. బెల్జియం సైనికులు ఆఫ్రికనులను అణచివేశారు. ఆఫ్రికనులలో నే అంకకలహాలు వచ్చాయనీ, ఈ సంఘర్షణలను అణచి వేశామనీ బెల్జియం అధికారులు చెపుతున్నారు. రాజధానికి పరిసర గ్రామాలలో కూడా తిరుగుబాటు జరిగింది. కాంగో అంతటా నేడు ప్రశాంతంగా ఉన్నదనీ, రాజధానిలో సుమారు 90 మంది ఆఫ్రికన్ కార్మికులు పనులలోనికి వెళ్లారనీ బెల్జియం అధికారులు చెప్పారు.

నగరంలో ఆఫ్రికనులు నివసించే వీధులలోని చెత్త అలాగే ఉంది. తమకు స్వాతంత్ర్యం కావాలనీ, కాంగో లీందాబాద్ అనీ నినాదాలు వ్రాసిన కాగితాలు తిరుగుబాటు జరిగిన ప్రాంతాలలో కనిపించాయి. ఈ కాగితాలు గోడలకు అంటించి ఉన్నాయి.

కాంగో పరిస్థితిపై చర్చకు బెల్జియం పార్లమెంటు రేపు సమావేశం కానుంది.

కడపజిలా ఉపాధ్యాయుల గిల్డు సమావేశం ఈనెల 10, 11 తేదీలలో కడపలోని శ్రీరామకృష్ణ హయ్యర్ సెకండరీ స్కూలులో జరుగుతుంది.

తెలంగాణా సిబ్బందికి ఇచ్చిన రక్షణలు రద్దు

ప్రభుత్వోపాధ్యాయుల సంఘం నిరసన: ఉత్తర్వు అమలుచేయరాదని విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 7: గత ఆగస్టు 5 తేదీన ప్రభుత్వం జారీ

పరకులకు శుభవార!

సంపంగి వెజిటబుల్ హెర్ ఆయిల్

సంపంగి వెజిటబుల్ హెర్ ఆయిల్ కొన్న వారికి చిత్రమైనరంగులలో తయారైనపిసిపార్ సూచిత్రిభోటోక్యాలెండరు ఉచితముగా యివ్వబడును అన్నిస్టోర్సులలో లభించును. టోకు వ్యాపారపరులకు మాతో సంప్రదించండి.

SAINATH AGENCIES,
Post Box No. 2315, Madras-3.



తరచుగా
మూత్ర విసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన విషయం. అది కలిగించేత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా రోజురోజుకూ రోగిని మృత్యు పథంపైపునికి తీసుకువస్తుంటుంది. అరం భంలో శారీరకంగా కానీ, మానసికంగా కానీ శ్రమపడడానికి అయిష్టత పడుట నొప్పి దృష్టి మాంద్యం కొడలవద్ద తిమ్మిరి పర్వ పాదాలందు బలహీనత మొదలైన లక్షణాలు కనపడుతూ వుంటాయి. ఈ లక్షణాలు కనిపించిదిలోనే తగిన చికిత్స చేయకపోతే, వృద్ధరోత్తరా అమితదాహం. ఆకలి. పోరు గొంతు ఎండుకుపోవుట, దురద. కాళ్లలో నల్లటం, బరువు తగ్గడం. శరీర మంతా పోట్లు, కీళ్లవాతం కళ్లమీద తీవ్ర వ్యాధులు. రావచ్చును తదితర తీవ్రవ్యాధులకు గురికావలసివస్తుంది. "పీనస్ దారం" బిళ్లలు వాడి, వేలాదిమంది శమనం పొంది మృత్యువునాత నడకుండా తప్పించుకొన్నారు "పీనస్ దారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అతి దైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన జిగురులతోను తయారుచేయబడ్డవి. ఈ చికిత్స మొదట పెట్టిన రెండవ లేదా మూడవ రోజునుండే అమిత దాహం తగ్గి కరంగా మూత్ర విసర్జన చేయడం విదిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు వగానికైనా స్వస్థత చేకూరినట్లనిపించును. "పీనస్ దారం" బిళ్ళ తక్కువ. విరపాయమైనది తీసుకొనండి మరణం. ప్రత్యేక కలిగి పథ్యాలు కానీ లంఘనాలు చేయవలసినవసరంకానీ వుండదు రోగులు వుప్పి పొందుటకై బలవర్ధకరమైన విశేష పదార్థములను భుజించవచ్చును కోరిన వారికి పూర్తి వివరాలు కల సారవ్యతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల బరీదు రు. 6.75 వ. పై. మాత్రమే. ప్యాకింగ్, పోస్టేజి వుచితం. దొరకకపోటు.

పీనస్ రీసర్చి లేబరేటరీ, (A. P.)
పో. బా. నెం. 587, కలకత్తా.

మీకు విదేశ
వ్యాపారము ఉంటే
బ్యాంక్ ఆఫ్ బరోడా
సహకరించగలదు

మీ వ్యాపారమునకు విదేశ వాణిజ్యముల మారకపు అవసరముంటే మేము సహాయము చేయగలము. లండను, నైరోబి, ముంబాసా, కంపాలా, దార్-ఉస్-సలామ్, నారాయణగంజ్ మొదలగు చోట్లగల మా ఆఫీసులు మరియు ప్రపంచమంతటా అన్ని ముఖ్య పట్టణములలోగల మా ప్రతినిధులద్వారా మీ ఎగుమతి-దిగుమతి వ్యాపారపు సమస్యలలో మేము తోడ్పడగలము.

స్వదేశములో మరియు విదేశములలో వివిధమైన బ్యాంకింగ్ సౌకర్యములకు బ్యాంక్ ఆఫ్ బరోడా స్థానిక ఆఫీసును సంప్రదించండి!

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(1908 సం॥ లో స్థాపితము)
హెడ్ ఆఫీసు: బరోడా

BB. 7562

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6&7, Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.

క్రీడారంగం

కోలార్ జట్టు గెలుపు

డాక్టర్ సుంకరస్వామినాయుడు ఫుట్ బాల్ టూర్నమెంటుమొదలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

రాజమండ్రి, జనవరి 7: డాక్టర్ సుంకరస్వామినాయుడు ఫుట్ బాల్ టూర్నమెంటు క్రిందటి ఆదివారం సాయంకాలం ఇక్కడి మ్యునిసిపల్ స్టేడియమ్‌లో ప్రారంభమైనది. తొలి పోటీలో కోలార్ గోల్డ్ ఫీల్డ్సు జట్టు 5-0 గోల్సుతో కాకినాడ పెదకాపు మెమోరియల్ క్లబ్‌ను ఓడించారు.

ఆంధ్ర ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు శ్రీ కొవిలి రామమోహనరావు టూర్నమెంటుకు ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో స్వర్గీయ డాక్టరు స్వామినాయుడు జీవితి విశేషాలనుగురించి ముచ్చటించారు. డాక్టర్ స్వామినాయుడు పరూరులు సంగూరీ (డాక్టర్ రామసుబ్రహ్మణ్యరావు), బుచ్చి, భోగారావు, అచ్చి (భాస్కరరావు), కన్న (హౌస్ ఇంజనీరు హనుమంతరావు), టూమాటీ (డాక్టర్ రమణారావు) గారలు ఫుట్ బాల్ ఆటలో విశేషమైన ప్రతిభ ప్రదర్శించారు. వారితో సుంకరవారి కుటుంబం ఫుట్ బాల్ ఆటగాళ్ళ కుటుంబంగా ప్రసిద్ధి చెందినదని శ్రీ రామమోహనరావు చెప్పారు.

ప్రముఖ ఫుట్ బాల్ ఆటగాడు, శేషగిరి జట్టు కు మూడుదశాబ్దాల క్రిందట నాయకత్వం వహించిన శ్రీ విడమరి సూర్యయ్య 'కిక్ ఆఫ్' తొలిపోటీ ప్రారంభమైనది.

పోయవారంవాడు ఎగ్జిబిషన్ ఆటలు జరిగినవి.

మధ్యప్రదేశ్, బీహార్‌లపై ఆంధ్ర గెలుపు

తెంగుగూడెం, జనవరి 7: తొమ్మిదవ జాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో నేటి ఉదయం ఆంధ్రజట్టు 64-45 పాయింట్లతో మధ్యప్రదేశ్‌ను ఓడించారు.

స్కోరు వివరాలు: ఆంధ్ర 64 (డి. ఆర్. సంధా 16, గోపాలన్ 9, శాంబశివ 9)—మధ్యప్రదేశ్ 45 (మణ్ముగం 21).

పాయింటులో జరిగిన పోటీలో ఆంధ్రజట్టు 74-45 పాయింట్లతో బీహార్‌ను ఓడించారు. స్కోరు వివరాలు: ఆంధ్ర 75 (శాంబశివ 22)—బీహార్ 45 (కృష్ణమూర్తి 15).

నేడు జరిగిన తతిమ్మా పోటీల ఫలితాలు ఇలా ఉన్నవి:

పురుషులు: పంజాబ్ జట్టు 76-18 పాయింట్లతో రాజస్థాన్‌ను; మైసూరు జట్టు 57-44 పాయింట్లతో కేరళను; సర్వీసెస్ జట్టు 75-41 పాయింట్లతో బొంబాయిని; పశ్చిమబెంగాల్ జట్టు 90-48 పాయింట్లతో ఉత్తరప్రదేశ్‌ను; ఢిల్లీ జట్టు 78-27 పాయింట్లతో రాజస్థాన్‌ను; కేరళజట్టు 58-30 పాయింటతో బీహార్‌ను, ఓడించాయి.

మద్రాసు, ఢిల్లీ జట్ల పోటీలో ఉభయ పక్షాలకు చెరో 4 పాయింట్లు ఉన్నందులో రిఫరీ ఆటకు అదనంగా వ్యవధి ఇచ్చారు. ఢిల్లీజట్టు ఆడడానికి నిరాకరించారు. మద్రాసు గెలుపొందినట్లు ప్రకటించారు.

స్త్రీలు: పశ్చిమ బెంగాల్ జట్టు 54-10 పాయింట్లతో కేరళను; మైసూరు జట్టు 81-17 పాయింట్లతో ఆంధ్రను ఓడించారు.

బాలురు: పంజాబ్ జట్టు 41-33 పాయింట్లతో ఆంధ్రను; మద్రాసు జట్టు 87-32 పాయింట్లతో రాజస్థాన్‌ను ఓడించారు. బొంబాయి జట్టు 90 (జాఫర్ 26, నుమాబూబ్ 26, ఎడమ్ 15)—ఆంధ్ర 43 (ఆర్. అదిబాబాయిన 15, ఎ. ఆంథనీ 10). బొంబాయి జట్టు గెలుపొందారు.

బనర్జీ గెలుపు

మద్రాసు, జనవరి 8: జాతీయ బిలియర్డ్సు ఛాంపియన్ షిప్ పోటీలలో గతరాత్రి ఎస్. ఎస్. బనర్జీ (పశ్చిమ బెంగాల్) 1850—952 పాయింట్లతో ఎ. పిన్హా (బీహార్)ను ఓడించారు.

స్కోర్లు: జనరీ—8, 117, 202 54, 97, 94, 54, 64, 165. పిన్హా—49, 49, 56.

సెమి ఫైనల్‌లో ప్రపంచ అమెచ్యూర్ ఛాంపియన్ విల్సన్ జోన్సుతో బనర్జీకి పోటీ జరుగుతుంది.

అగాఖాన్ కప్ కి

బొంబాయి, జనవరి 7: అగాఖాన్ కప్ హాకీ టూర్నమెంటులో ఈ పేరు పశ్చిమ రైల్వే జట్టు 6-0 గోల్సుతో ఎంకెన్ స్కూల్సును ఓడించి మూడవ రౌండు చేరుకొన్నారు.

బొంబాయిరాష్ట్ర పోలీసు జట్టు ఒక్క గోలుతో యంగ్ స్టార్స్‌ను ఓడించి రెండవ రౌండు చేరుకొన్నారు.

జాతీయ కారమ్ పోటీలు

సికింద్రాబాదు, జనవరి 7: అఖిల భారత కారమ్ ప్రముఖ్య అధ్యక్షుడు హైదరాబాదు కారమ్ సంఘం సికింద్రాబాదు (గయిన్ బజారు ధర్మశాలలో ఫిబ్రవరి 8 నుంచి 8వ తేదీ వరకు మూడవ జాతీయ, అంతర్రాష్ట్ర కారమ్ ఛాంపియన్ షిప్స్ పోటీలు హేమంతమున్నవి: పురుషుల సింగిల్స్, డబుల్స్. స్త్రీలు సింగిల్స్, డబుల్స్, బాలురు (16 ఏళ్ళలోపు) సింగిల్స్, డబుల్స్ మిక్స్‌డ్ డబుల్స్ పోటీలు జరుగుతవి.

ఢిల్లీ గెలుపు

న్యూఢిల్లీ జనవరి 7: రంజీ ట్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఉత్తర మండలం లీగ్ పోటీలో ఆఖరిగోలు నేడు ఢిల్లీ జట్టు 148 పరుగుల తేడాతో పాటియాలాను ఓడించారు.

ఢిల్లీజట్టుకు 9 పాయింటు లభించినవి.

స్కోరు వివరాలు: ఢిల్లీ మొదటి ఇన్నింగ్సు 180 (ఓపెనర్ కోర్ 50; గుప్త 40 పరుగులకు 8, ఆర్. గోల్ 85 పరుగులకు 4).

పాటియాలా మొదటి ఇన్నింగ్సు—51 (సీతారాం 24 పరుగులకు 7).

ఢిల్లీజట్టు 6 వికెట్లకు 125 పరుగులు చేసి రెండవ ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు. (జై ఎమ్ చౌదరి 44 కె. వి. మథుర్ 30 నాట్ అవుటు ఆర్. గోల్ 30 పరుగులకు 5)

పాటియాలా రెండవ ఇన్నింగ్సు 106 (గురు చరణ్ సింగ్ 29 సీతారాం 38 పరుగులకు 5 హరిగోపాల్ 20 పరుగులకు 3)

సభలు-సమావేశాలు

మధిర తాలూకా కాంగ్రెసు రాజకీయ మహాధివేశాలు 21వ మధిరలో జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ మండలి సమావేశం ఈ నెల 10వ తేదీ 24వ జరుగుతుంది.

న్యూయార్క్ దూది

మార్చి వాయిదా ధరలు

న్యూయార్క్, జనవరి 7

న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి.

నేటి ప్రారంభి ధర	34.57
క్రితంరోజు ధర	34.82

ఆకాశవాణి

శనివారం, జనవరి 10

హైదరాబాదు (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని 7 తెలుగు వా. 7-15 విజయవాడవరె 7-45 సంగీత శిక్షణ 8 ఆంగ్ల వా. 8-15 హిందీ వా. 8-30 విజయవాడవరె.

మ॥ 12-30 విజయవాడవరె 1. కార్మికుల కార్యక్రమం 1-30 లలిత సంగీతం 1-50 తెలుగువరె 2 ఫీచర్లు 2-10 ఉర్దూ వా. 2-20 బాలవినోదం.

సా॥ 6 ప్రకటనలు 6-15 నగరవాణి 7 తెలుగు వా. 7-15 హిందీ ప్రసంగం 7-30 ప్రసంగం: కౌశల్ స్త్రీమహాత్మ్యం 7-40 ఉర్దూ ప్రసంగం 7-50 ఉత్తరాలకు జవాబులు 8 ఆంగ్లప్రసంగం 8-15 పిక్చర్ 8-30 రేడియో వారా పమిత 8-40 నిరాటు సం. 8-45 సుగమ సంగీత్ 9 ఆంగ్ల వా. 9-15 ఉర్దూ వా. 9-30 ఫీచరవరె 11 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)
(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 నుంచి 9 వరకు ఎ వరె.

(80.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరె 2-10 ఫీచరులు 2-20 ఎ వరె.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వరె 6-15 గ్రా. కార్య 7 తెలుగు వా. 7-15 గ్రా. కార్య 7-30 ఎ వరె 7-40 భక్తిగీతావళి 7-50 ఎ వరె 9-15 విజయవాడవరె 9-30 ఎ వరె 11 సమాప్తి.

విజయవాడ
(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తి రంజని 7 తెలుగు వా 7-15 జాలూరి అరుంధతి 7-45 హైదరాబాదు వరె 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8-30 పాలవెల్లి.

మ॥ 12-30 కవితావాణి 1 హైదరాబాదువరె 1-30 ఫిజన్ 1-50 తెలుగు వా 2 వాద్య సంగీతం 2-20 హైదరాబాదు వరె.

సా॥ 6 ప్రకటనలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగు వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాదు వరె 7-40 ఫీచరు సంగీతము జాలూరి అరుంధతి 8-30 ఫీచరవరె 8-40 సుగమసంగీత్ 9 ఆంగ్ల వా 9-15 హాస్య వల్లరి 9-30 ఫీచరవరె 11 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం 7 తుది పాడలి గళ, 7-15 తమిళ వా. 7-30 ఇం. రామచంద్రన్ సుగంధగీతం.

మ॥ 1 పిల్లలకు 1-30 గాన మంజరి 1-40 హిందీ. వా. 1-50 గీత మంజరి 2 తమిళ వా. 2-10 వీణ, వేణువు 2-30 సంగీతగోష్ఠి.

సా॥ 5-30 యస్. జయలక్ష్మి 6-15 గ్రామసిద్ధులు, 7-15 తమిళ వార్తలు 7-30 తమిళ పాటిక, 8 పి. బాలసుబ్రహ్మణ్యం: వీణ, 8-30 ఫిల్మీపరె, 8-40 గోటు వాద్యం 9 సంగీతామృతం, 9-15 మెల్లిశై, 9-30 ఫిల్మీపరె, 11 సమాప్తి.

మద్రాసు-(బి)
(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వరె 7 తె. వా. 7 15 వాద్యగోష్ఠి 7-30 ఎ వరె 8 ఆం. వా

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 1 కదంబం 1-30 ఆం. వా 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 లలిత సంగీతం 2.10 శిశువర్ నిగమ్స్.

(211.8, 60.98 మీటర్లు.)

సా॥ 5-8 పాశ్చాత్య సం. 5 50 ప్రకటనలు 6 ఆం. వా. 6 15 ఇ. రామచంద్రన్ 7 తె. వా. 7-15 సాయంసంగీతం 7-80 ఎ వరె 8-30 మధురై టి. వెంకటేశన్ 9 ఆం. వా. 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 సమాప్తి.

ఉద్యోగ వార్తలు

హైదరాబాద్, జనవరి 7:— ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించబడిన తదితర ఐ. ఎ. ఎస్. ప్రొబేషనర్లను ఆయా జిల్లాలలో తర్ఫీదు నిమిత్తం అసిస్టెంటు కలెక్టరుగానూ, మేజిస్ట్రేట్లుగానూ నియమించడమైనది.

శ్రీ ఎం. వి. రాజగోపాల్-కృష్ణా. శ్రీ ఆర్. కె. లేపాక్షిపురం. శ్రీ ఎం. వెంకటరత్నం-శ్రీకాకుళం.

గుంటూరు జిల్లాలో శిక్షణ పొందుతున్న అసిస్టెంటు కలెక్టరు శ్రీ ఆర్. గోపాల్ జనవరి 12 నుంచి 25 వరకూ జిల్లా ట్రెజరీ అధికారిగా వుంటారు.

తాళ్ళపల్లిగా నెల్లూరు జిల్లా రిజిస్ట్రారుగా వుంటున్న శ్రీ ఆర్. సి. సుబ్బారెడ్డికి డిసెంబరు 22వ తేదీ నుంచి పరిపాటి తీసుకొన్న ఒకనెల శెలవులు సెలవు ఇవ్వబడింది.

కమ్యూనిటీ టాక్స్ ఆఫీసరు శ్రీ మూర్ మహమ్మద్‌ని సెలవు అయిపోయిన తర్వాత, నిజామాబాదు సి. టి. ఓ. గా నియమించడమైనది. ప్రస్తుతం అక్కడ సి. టి. ఓ. గా వున్న శ్రీ సి. వి. ఎస్. ప్రకాశరావును అతిత్వరితగతి అక్కడే డి. సి. టి. ఓ. గా నియమించడమైనది.

ఆదిలాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. ఎ. రఫీ ఉల్లాఖాన్‌ను జనవరి 5 నుంచి 31 వరకూ సెలవు ఇవ్వబడమైనది. సెలవు అనంతరం ఆయనను మళ్ళీ అక్కడే నియమించడమైనది. ఆయన సెలవు కాలంలో వరంగల్లు రేంజి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆదిలాబాద్ పోలీసు సూపరింటెండెంటు పనికూడా చేయవలసిన ఉత్తరువు చేయడమైనది. ఈ అదనపు పని చేసినందుకు ఆయనకు వేరే భత్యమేమీ ఇవ్వబడదు.

కాపటలో రైస్ స్టెప్‌జోవర్ స్కీములో అసిస్టెంటు ఎంటమాలజిస్టు శ్రీ సి. కృష్ణమూర్తికి 41 రోజులు అర్జితమైన సెలవు ఇవ్వబడింది. ఈయన సెలవు కాలంలో అక్కడే ఇంకొక స్కీములోవున్న అసిస్టెంటు ఎంటమాలజిస్టుగా వున్న శ్రీ ఎడ్విన్ ధర్మరాజు ఈ ఉద్యోగి పనికూడా చూడటానికి నియమించడమైనది.

హైదరాబాదు, జనవరి 8: రోడ్డు రవాణా జాతీయం చేయటంపై బస్సులవారు హైకోర్టులో వేసిన రిట్ పిటిషను విస్తృత విచారణకు గత్యాయి.

విచారణ వచ్చే సోమవారానికి వాయిదాపడింది. ఆరోజున తుది తీర్పు జరుగుతాయి.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, జనవరి 8: (కోఠీలోని పీతయ్యగారు ప, ఉ ప్యాన్ సంస్థ, హైదరాబాదు.)

1 పన్నబియ్యం కొత్తవి	58/55
2 పన్నబియ్యం: పాతవి	65.50/72.50
3 దొడ్డబియ్యం:	48.00/49.50
4 అప్పుబియ్యం:	50.00/51.50
5 19 నంబరుబియ్యం:	51.00/52.00
6 తెల్లజొన్నలు	39.50/41.00
7 దపాతిజొన్నలు	80.00/82.00
8 పసుపు:	48.00/82.00
9 కందులు:	61.00/65.75
10 ఎర్రకందులుచిన్నవి	56.68/60.00
11 పెసలు:	52.00/62.00
12 మినుములు:	52.00/53.00
13 శెనగలు:	70.00/78.50
14 ఉలవలు:	28.88/29.00
15 బెలము:	36.00/48.75
16 మిర్చి:	120.00/168.00
17 చింతపండు:	63.00/78.00
18 ఉల్లిగడ్డ:	18.00/28.00
19 గోధుమలు:	85.00/90.00
20 శనుములు:	48.00/52.00
21 నువ్వులు:	95.00/106.00
22 ఇలాతిపలుకు పెదది:	74.00
23 ఆముదాలు	55.00/56.62
24 పత్తిగింజలు	85.00/87.50
25 నూనె 12 శేరు:	14.75
26 పెద్దకందిపప్పు	88.00/96.00
27 చిన్నకందిపప్పు:	85.00/86.00
28 మినపపప్పు:	85.00/86.00
29 పెసరపప్పు:	69.00/70.00
30 శెనగపప్పు:	66.00/68.00
31 సీరశెనపప్పు:	77.00/83.00
32 లంకపప్పు	73.00/74.00
33 ధనియాలు:	45.00/78.65
34 ఇలాతికాయ	55.00

మద్రాసు

వెండి బంగారం దరలు

మద్రాసు, జనవరి 8:

పవరను (చిల్లరధర)	రు. 75 50
పెటా బంగారం (తులం	117 50
మూసా బంగారం	రు. 115 25
వెండి దిమ్మెలు రెడి (100తు.)	197 50
వెండి చిల్లరధర (తులం)	2 00

వేరుశెనగ నూనె

(500 పౌనుల కాగు బి 1 కి)

మద్రాసు గిడంగిపేట చిల్లరగా ఎక్స్ పెల్లర్ 8% యస్. యస్. ఏ రెడీ రూ 810-00

(కాగుకు 1 కి రూ 25 ఎక్సైజు పన్ను

ఉయ్యూరు	115 00
సెజాం	115 50

(అమ్మకాల పన్నుతో సహా)

వేరుశెనగ పప్పు

(581 పౌనుల కాగుకు 1-కి)

(ఎండకొలపు వేరుశెనగ పంట కొత్తపంట రూ 156 00

కి బ్యారినూనె

(87½ పౌనుల డబ్బా 1-కి)

క్విల్స్ యం యస్	రూ 40 50
ఆర్చీస్	రూ 89 50
రాజా	రూ 89 50

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం

500 పౌ॥

తిరుపతోరు	810.00

చక్కెర

(2 కాం)

ప్యారిస్	108 25

ఓడియన్-(మద్రాసు)

(ప్రతి దినము సా॥ 5 రా॥ 9-15 లకున్నూ, గురియు రా బోవు 11వ తేదీ ఆదివారం, 13వ తేదీ మంగళవారం, 14వ తేదీ బుధవారం, ఉ॥ 10 గంటలకున్నూ, 6వ విజయవంతి మెగ వారం

చలనచిత్ర చరిత్రలో ఉత్తమచిత్రం (పసంగ తికార్డు లన్నింటిని దాటిపోయింది

సివిల్ వి దీమిల్లిచే తయారు చేయబడిన

ది టెక్నా కమాండ్‌మెంట్స్

విస్తావిజన్ మరియు టెక్నికలర్‌లో ఒక పౌరాణికాంశ చిత్రం.

(ప్రవేశరుసుములు రు. 8-15, 2-62, 1 81, 1 07 మొదటి మూడు తరగతులకు ముందుగానే సీట్లు రిజర్వు చేసికొనవలసినదిగలదు అన్ని ప్రదర్శనములకు హాలు నిండ సీట్లు లభించును

ఈ అవకాశం వదలకొనవద్దు కుటుంబముతో తప్పక దూరండి!

ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శనము, కాకినాడ.

(ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధిశాఖవారి ఆధ్వర్యమున)

జనవరి 24, 25, 26 తేదీలు 1959.

పై ప్రదర్శనమున పశువులు, కోళ్ళు గొర్రెలు, కుక్కలు మొదలగు జంతువులు పాలొనవచ్చును ఆవులకు గేదలకు పాలపోటీలు కూడా గలవు 5000/ రూపాయిల విలువగల బహుమతులు యివ్వబడును పోటీలో పాల్గొను జంతువులు 23-1-59 తేదీ సా॥ 5 గంటలలోగా ప్రవేశ పెట్టబడవలెను దూర ప్రాంతములు నుండి వచ్చు పశువులకు ఒక వైపు చార్జీలు పశుప్రదర్శన కమిటీ వారిచే భరింపబడును. మిగిలిన విషయములు పైప్రదర్శన కమిటి కార్యదర్శి ద్వారా తెలిసికొనవచ్చును.

పశుప్రదర్శన కమిటీ.

9-1-59 తేదీ గొప్ప విడుదల అశోక్-మద్రాసు

దర్శకుడు మహేష్ కౌల్.

రోజూ మ॥ 2 45; సా॥ 6-15; రాత్రి 9 45 గంటలకు
శనివారం ఉ॥ 9 నుండి మ॥ 12 వరకు
అడ్వాన్సు బుకింగ్ గలదు
"అభిదాన్"లో ఇటీవలతియా రెనగొప్ప వినోద చిత్రాల్లో నాటి-పిలిమిందియా

ఆఖ్రీ దాన్

* నూతన * సేకర్ * జానీవాకర్
* సుభాఖోటే * జీవన్
* మినూమంటాజ్
సంగీతం మదన్ మోహన్.

అమృతాంజనము

బాధలను లాగి వేస్తుంది



మీరే వాడి చూడండి

కొంచెం అమృతాంజనం అరచేతిలో వేసి బాధగా ఉన్న చోట మర్దనా చేయండి. మిమిషాలలో వాసి మాయమౌతుంది

అమృతాంజనము నే వాడి చూడండి. 9 లో 7 రకాల బాధలను లాగి వేస్తుంది.

అమృతాంజనము 65 సం॥ పైగా పేరొందినది. తలనొప్పి, బాధలు, కీళ్ళ నొప్పులు, వెణుకులు, పళ్లనొప్పి మొదలైనవాటికి అమోఘంగా పని చేస్తుంది. బాధగా ఉండేచోట మాత్రం వాడటంవల్ల అమృతాంజనం మీకేమాత్రం హాని కలిగించదు.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1

AL.581 TL EVEREST